Regd No. N. 45 M. 3313

వెల ఒక అణా

102853

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ మార్గశిరశు॥ 3 (౨౫-౧౧-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౫౫

హిందూ మహా సముద్రంలో జర్మను ఓడ

ఇటలీ ఓడలు త్రొక్కచూపి పోవుట

గ్రీకు సేనల పురోగమనము

ఇటాలీయ సేనల పరాజయములు

అక్టోబరు ౨౮వ తేదినుండి ౨౫వ తేదివరకు వచ్చిన గ్రీసు ఇటాలీయయుద్ధవార్తలలో మరల గ్రీకులస్థితియే మెరుగగానున్నట్లు కనుపించుచున్నది. కొరిట్జా ప్రాంతములలో పూర్వము ఇటాలీయసేనల విచ్ఛేదముతర్వాత, ఇటాలీయులు క్రొత్త సేనలనుపంపిరి. వాటినికూడ గ్రీకులు వెనుకకు తరిమివేయుచున్నట్లు వార్తలువచ్చినవి. గ్రీసు సేనలు అల్బేనియాలో చాలాదూరముముందుకు త్రోసికొనిపోయియున్నవి.

నవంబరు ౨౨వ తేదినాటికి ౪ డివిజనుల గ్రీకుసేనలు విచ్ఛేదముపాలై నాశముచేయబడినవి. ౨౩వ తేదినాటికి గ్రీసుసేనలు అనేకములైనచోట్ల లో ఇటాలీయులు పంపినక్రొత్త సేనలను భేదించినవి. ౨౫వ తేదినాటికి అన్నిరంగాలలోను పెద్దపోరాటము ప్రారంభమయ్యెను.

ఇకమిగిలినవి బాంబులువేసే విమానాలదాడులు నవంబరు ౨౨వ తేదిన గ్రీకువిమానాలు ఇటాలీయసేనలపైనను, ఫిరంగులపైనను బాంబులువేసెను. ఇటాలీయవిమానాలనుండి యపైరస్ రంగంలోని పల్లెలమీదను, కొర్ఫు, సెఫలోనియా, క్రీటు, పేట్రాసులమీదను బాంబులు వేయబడినవి. ౨౩వ తేది, ౨౫వ తేదిలలో బ్రిటిషువిమానాలు ఇటాలీయులపై మంచిదెబ్బతీసి మొత్తము ౧౦ విమానాలను క్రిందికికూల్చినవి. ఇటాలీయ సేనలకేంద్రములను సాంటీక్వారాంటాపై బ్రిటిషువిమానములదెబ్బలు బలమైనవిగానుండెను. కొర్ఫు దీవివద్ద ఫిరంగులనువేయుచున్నట్టి ఇటాలీయ డిస్ట్రాయరులు బ్రిటిషువిమానాలను చూచిపారిపోయెను. ఉత్తరఅల్బేనియాలోని డురాజో, ఏల్బాసకాలపైకూడ బ్రిటిషువిమానాలు బాంబులను వేసినవి. ఇటాలీయుల ఓడలకుదెబ్బలు తగిలినవి. బ్రిటిషువిమానాలు డోడెకనీస్ దీవులలోని పోర్టులాకిమీదను, లిబియాలోని ట్రిపోలిమీదను బాంబులువేసి ఓడరేవులను ఒక ఇటాలీయయుద్ధనౌకను చెడగొట్టినవి. ట్రిపోలిలో ఒక ఓడచెడగొట్టబడినది.

ఇటాలీయసేనలు ఓడి వెనుకకు పారిపోవునపుడు కసితో నిప్పంటించుటవల్ల అల్బేనియా, గ్రీసులమధ్యనున్న సరిహద్దుకద్దనుండు నెగోమెనిట్సా అను ఒకపట్టణములో ఇండ్లన్ని యుసాలైపోయినవి. నవంబరు ౨౫వ తేదిన ఇటాలీయవిమానాలనుండి కొర్ఫుదీవిపై వేయబడిన బాంబులచే చాలాయిండ్లు నష్టమైనవి.

నవంబరు ౨౪వ తేదిన వచ్చినవార్తలవల్ల గ్రీసుసేనలు అల్బేనియాలో మాస్కోపాల్జీవరకు ముందుకు చేరియున్నట్లును, ౨౫వ తేదిన గ్రీకులు ప్రోగ్రాడెట్జ్ పై తుపాకులు పెట్టినట్లును, గ్రీసుసేనలు ద్రావానదిని దాటినట్లును తెలిసినది.

ఇటాలీయులపై తిరుగుబాటు

ఎల్బాసన్ సమీపంలో జనులు ఇటాలీయసేనలపైతిరుగుబాటుచేసినట్లు నవంబరు ౨౫వ తేదినాటివార్తలవల్ల తెలిసినది.

యుగోస్లావులో ఇటాలీయ సైనికులు

౧౫౦ ఇటాలీయులును, అల్బేనీయులును సరిహద్దులో జేబరు ప్రాంతంలో యుగోస్లావియా అధికారులకు లోబడి ఖైదీలైనారు. ఇదేవిధంగా మొనాస్టరివద్ద యుగోస్లావియా అధికారులకు [illegible] మంది ఇటాలీయులను నవంబరు ౨౫వ తేదిన [illegible] చేసిరి.

గ్రీకులకు అమెరికాసహాయము

గ్రీకుసేనలకు అమెరికానుండి కావలసిన యుద్ధసామగ్రినిగూర్చి అమెరికాసంయుక్తరాష్ట్ర ప్రభుత్వపు అధికారులతో అక్కడి గ్రీసు ప్రభుత్వ ప్రతినిధిసంభాషణలుచేసినందుకు ఫలితముగా ఒక ఒడంబడికకుదిరినట్లు అమెరికాసంయుక్తరాష్ట్రపు అసిస్టెంటు స్టేటుసెక్రటరీ అగు సమ్నర్ వెల్సుగారు చెప్పినారు.

చైనా-జపానుల యుద్ధము

చైనాలో యాంగ్ ట్సీ నదికి ఈశాన్యమున ౧౫౦ మైళ్లు విస్తరించినరంగంలో జపానుసేనలు క్రొత్తపోరాటమును ప్రారంభించినవి. సేనలు సాన్ నదికి ఇరువైపుల నడిచి వచ్చుచున్నవి. చైనా సేనలు ఇచాంగును తిరిగి పట్టుకొనుటకై యత్నించుచున్నవి.

చైనాలో నాంకింగువద్ద జపానువారు స్థాపించిన ప్రభుత్వముతో సంబంధము [illegible] ప్రత్రముపైన సంతకము చేయుటకై [illegible] నుండి కొందరు జపానీయులును, నాంకింగు ప్రభుత్వ [illegible] ట్రనెనీయాధికారులు [illegible] ఒక రైలు [illegible] లో పోవుచుండగా, ఆ రైలు [illegible] సూచే [illegible] గానే [illegible] పెట్టెలు పట్టాలు తప్పి [illegible] ౧౦౦ మంది చచ్చిరి, గాయపడినవారు [illegible] పాంపూనుండి నాన్కింగుపోవు [illegible] మార్గమంతయు [illegible] గెరిల్లా [illegible] యుగోస్లావులు [illegible] యున్నారు.

ఈస్టిండీసులో జపానుబెదిరింపు

డచ్చి ఈస్టిండీసుదీవులలోని ఒటాలియాలో జపానీయ [illegible] నౌకనిని [illegible] పోలీసులు గాయపరచి [illegible] నవంబరు ౨౫వ తేదిన ఆ దీవులలోనే [illegible] జపానుసత్తాకముక [illegible] వేసినందున, [illegible] జపానుసేనలు [illegible] ఒక అధికారి [illegible] న్యాయముగ [illegible] సామ్రాజ్యవాదులు ఈస్టిండీసు [illegible] భుత్వముగారికి ఆగ్రహముకు లిఖితపూర్వముగ [illegible] యున్నారు.

బ్రిటిషుఓడలనుచూచి

ఇటాలీయసేనలు పారిపోవుట

మధ్యధరాసముద్రంలో చర్య

మధ్యధరాసముద్రంలో నవంబరు ౨౭వ తేదినాడు మధ్యాహ్నము సార్డీనియాకు ఈశాన్యదిశగా ౫౦ మైళ్ళదూరంలో ఇటాలీయుల రెండు యుద్ధనావలు, అనేకములైన క్రూయిజరులు, డిస్ట్రాయరులు బ్రిటిషునౌకలకు కంటబడినవి. మొదట నావికవిమానాలు [illegible] బ్రిటిషునావలు [illegible] రెండు ఇటాలీయక్రూయిజరులపై [illegible] దెబ్బతీసినవి [illegible] బ్రిటిషుక్రూయిజరులపై తుపాకులు పేల్చగా బ్రిటిషుక్రూయిజరులు యాలిపోయెను. కొన్ని నిముషాలతర్వాత యిటాలీయయుద్ధనౌకలు పారిపోవుచున్నపుడు బ్రిటిషుక్రూయిజరులు ఇటాలీయ క్రూయిజరులను వెంబడించెను. కొన్ని ఇటాలీయ [illegible] ఇటాలీయ [illegible] బ్రిటిషువారిదెబ్బలచే మంటలు [illegible] ఒక డిస్ట్రాయరు [illegible] ఇటాలీయ బ్రిటిషువిమానాలు పారిపోవుచున్న యిటాలీయనౌకలపై టార్పిడోలనువేసెను. రెండుకాక [illegible] ఒకయిటాలీయక్రూయిజరు పాడయ్యెను. బ్రిటిషువారి క్రూయిజరుకొకదానికి రెండుచిన్నదెబ్బలుతగిలెను.

తర్వాత ఇటాలీయవిమానాలు ౧౦ బ్రిటిషుఓడలపై బాంబులువేసెనుగాని, నష్టముకలుగలేదు. సాయంకాలము ౪ గం. ౪౦ ని.లకు ఇటాలీయవిమానాలు మరలవచ్చినవి. అప్పుడు బ్రిటిషుఓడలోనుండి తుపాకులుపేల్చబడగా రెండు ఇటాలీయవిమానాలు క్రిందకూలినవి. ఇటాలీయవిమానాలతో పోరాడబోయిన బ్రిటిషువిమానాలలో ఒకటి తిరిగిరాలేదు.

జర్మనీలో చేరుటకు బల్గేరియా అయిష్టము

జర్మనీ, ఇటలీ, జపానులఒడంబడికలో హంగరీ, రుమేనియా, స్లోవాకియాదేశాలుచేరినట్లుగా బల్గేరియాకూడచేరవలెనని జర్మనీవారు సూచించగా బల్గేరియావారు అందుకునిరాకరించినట్లు తెలియుచున్నది. అట్లుచేయుటగాని, గ్రీసుతోయుద్ధంలో గ్రీసుకువ్యతిరేకంగా చేరుటగాని బల్గేరియాకుఇష్టంలేదు. ఈ [illegible] బ్రిటిషుపార్లమెంటుకామన్సుసభలో నవంబరు ౨౬వ తేదిన విదేశాంగశాఖయొక్క అండర్ సెక్రటరీ బట్లర్ గారు బల్గేరియా బ్రిటనుశత్రువులతో చేరకుండావుండి బ్రిటను మిత్రులపైపోరాటమునకు దిగకుండా ఉన్నట్లయితే, బ్రిటిషుప్రభుత్వంవారు యుద్ధాంతంలో ఏర్పడబోవు సంధిలో బల్గేరియా స్వాతంత్ర్యాన్ని చెక్కుచెదరనీయకుండా ఉంచగలరని చెప్పినారు.

తుర్కీ, గ్రీసు, యుగోస్లావియాల కూటము

గ్రీసుయుద్ధంలో ఇటలీ వెనుకబడుచుండుటచూచి గ్రీసు, యుగోస్లావియా, తుర్కీరాజ్యాలవారు పరస్పర సంబంధములను ఇంకను ఎక్కువ సన్నిహితముగ చేసికొనుచున్నవి. తుర్కీ [illegible] తో జాగ్రత్తకై ఏర్పాట్లుచేసికొనుచున్నది. అందుచేత జర్మనీ తుర్కీని బెదరించుటకూ, సాంత్వవచనాలతో తుర్కీ మైత్రిని నిలుపుకొన యత్నించుచున్నట్లును. ఇదే ఉద్దేశ్యముతో తుర్కీలో, జర్మనురాయబారి ఫాన్ పాపెన్ తుర్కీ విదేశాంగమంత్రి సారజోగ్లు గారితో సంప్రదించినట్లును తెలియుచున్నది.

స్విట్జర్లాండులో కమ్యూనిస్టు సంస్థలరద్దు

స్విట్జర్లాండులో కమ్యూనిస్టు సంస్థలన్నిటిని రద్దుచేయు ఒక ఆజ్ఞను అక్కడి ఫెడరల్ కౌన్సిల్ వారు జారీచేసినారు.

యుద్ధ వార్తా ప్రచారమునకు రేడియోలు ఏర్పాటు

ప్రభుత్వము రూ౧౦,౦౦౦. మంజూరు చేసినది

యుద్ధప్రచారక సంఘమువారి సలహా ననుసరించి మ.ఘ.వ. నిజాముప్రభుత్వమువారు చాలా రేడియోలు కొనుటకు ౧౦,౦౦౦ మంజూరుచేసినారట. ఈరేడియోలు హైదరాబాదు నగరములోను జిల్లా ముఖ్యస్థానములలోను స్థాపించెదరు. ఈ ప్రణాళిక ఉద్దేశ్యము, ప్రజలలో నిజమైన యుద్ధవార్తలు వ్యాపింపజేయుటయు, వదంతులకు అవకాశము లేకుండ [illegible] నిమ్మళముగ [illegible] యున్నది.

ప్రాడుకాస్టింగు శాఖవారు పబ్లికురేడియోసెట్లను పల్లెటూళ్ళలో ఉపయోగించు విషయంలో ఒక ప్రణాళికను ప్రభుత్వమువారికి సూచించియుండిరి. ఇప్పుడుకొనుచున్న రేడియోసెట్లు అవిగాక, వేరె అధికముగా కొనబడుచున్నవి.

సర్ అక్బరుహైదరిగారు కొండపేటలు కౌన్సిలున్నపుడు [illegible] రేడియో [illegible] గ్రామములకు రేడియో [illegible] వలెనని తెలుపియుండిరి. హైదరాబాదు పురసంఘము [illegible] నగరములో [illegible] యున్నది [illegible]

హైద్రాబాదు శాసనసభ

హైద్రాబాదు దక్కన్ [illegible]

హైదరాబాదు శాసనసభ డిసెంబరు [illegible] వ తేది

హైదరాబాదు శాసనసభ డిసెంబరు ౧౭వ తేదిన సమావేశమగును. ఈ ఘ.వ. నిజాముప్రభుత్వ కార్యనిర్వాహకవర్గ అధ్యక్షులైన రైటానరబుల్ సర్ అక్బరు హైదరిగారు [illegible] సమావేశమునకై బిల్లులను, [illegible] ప్రవేశపెట్టబడిన [illegible] కార్యక్రమ [illegible] వీటన్నిటికంటె ముఖ్యమైనది బాల్యవివాహ నిషేధపు చిత్తుశాసనముపై సెలక్టుకమిటి [illegible] ప్రజాప్రతినిధులు [illegible] కూడియుండెను.

కాచిగూడఆర్యసమాజ ఉపన్యాసము

హైదరాబాదు (దక్కన్) [illegible]

కాచిగూడ [illegible] ఆర్యసమాజ [illegible] డిసెంబరు [illegible] పూజ్య స్వామి [illegible] ఉపన్యాసము [illegible]

ప్రకటన

సికింద్రాబాదులో కింగ్సువేవద్ద క్లైస్టుబ్రిడ్జి సమీపమున నూతనముగా నిర్మింపబడిన ఆంధ్ర ఇన్సూరెన్సు భవనము అద్దెకు యివ్వబడును.

మొయిన్ రోడ్డుకు ఎదురుగా, నవీన [illegible] ముపాయములతో నిర్మించబడ్డ చక్కని విశాలకరిమల [illegible] పేటితో బాటు నేలగదులు, స్నానముకు ప్రత్యేక గదులతోను, వంటగదులతోను, సర్వసౌకర్యములు కలిగి, కావలసినంత గాలి, వెలుతురువున్న వసతిభాగములు కలవు. వ్యాపారస్థులకందరికి, ఇదియొక అపూర్వావకాశము.

వివరములకు — చీఫ్ ఏజంటు,

ఆంధ్ర ఇన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్

కింగ్సువే, సికింద్రాబాదు-దక్కన్

గాంధీమహాత్ముడు

(రెండుభాగములు)

నాటకీయ [illegible] ఆత్మికముగను అధోగతిపాలై [illegible] నలుగి జీవించుచు, అధర్మపరులై, తమస్వాతంత్ర్యమును గోల్పోయి, స్వయంశక్తి [illegible] విడనాడి అనాథలైన భారతీయుల సుద్ధరించుటకై.

"ఎప్పుడెప్పుడధర్మము వృద్ధిజెందునో దానిని బోకార్చుటకై జన్మింతుమ"ని శ్రీకృష్ణుడు వక్కాణించినటుల

మహాత్మాగాంధి [illegible] జన్మించి విహరించినట్లు వ్రాయబడిన అద్వితీయమైన గ్రంథము

శ్రీ [illegible] సీతారామయ్యగారి అమూల్యమైన "[illegible]" [illegible] లుకూడ గలవు.

వెల ౧-౨ అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల. సికింద్రాబాదు

చిన్నకథ

డాక్టరు మాయ చేసిన శస్త్రచికిత్స

శ్రీనుపలి డాక్టరుగా ఉంటున్నా రాయింట్లో. ఒకనాడు తన నలుగురు స్నేహితులను ఆహ్వానించాడు. నలుగురూ స్నేహితులే. అంతా శైశవంలో దెబ్బలుతిన్నవాళ్లే.

మీనన్—వయసులో బాగా వ్యాపారం చేసి ఆర్జించినవాడైనా, ఇప్పుడేక సన్యాసికం తీసుకున్నాడు.

కణ్ణు—సిరిగలయింట్లోపుట్టి, పెత్తనం చేసి క్కిన యౌవనంలో, యిష్టమొచ్చిన భోగాలకోసం చేసితిరిగాడు. ఇల్లూ ఒళ్ళూ గుల్లచేసుకొని ఇప్పుడోక రోగాలపుట్టఅయి నానా అవస్థలు పడుతున్నాడు.

గణేశు—ఒక రాజ్యాంగవేత్తనౌదామని పదవికోసం పాటుపడ్డాడు. కాలానికితగినతత్వం కాకపోయినది. పంచవటికాలమంతా పాడుచేసుకొని చిరకు యేమీచేయలేకుండా అణగారిపోయి ఉన్నాడిప్పుడు.

ఇక అమ్మాళ్ సంగతి... ఆవిడ రోజుల్లో ఆమెకెవ్వరి అందగత్తెలేదని వాడుక. కాని, ఇంట్లోంచి బయటికిరాలేకపోయేది శాస్త్రాలదాకా లోకుచవించలను భయపడి. అయినా, ఒకటి మాత్రం నిజం. మీనన్, కణ్ణు, గణేశూ—ముగ్గురూ ఆవిడకోసం చిన్నతనంలో విరగబడ్డ వాళ్లే. ముగ్గురినీ సమభావపరిచే ఆవిడకోసం. ఒకరినొంతునుఒకరుకోసుకుంటారేమో అన్నంత దూరంకూడా పోయినారు వాళ్లు.

తరువాత ఏమయిందో పోయిందో—ఇప్పుడు ఈవృద్ధాప్యంలో, ఒకరికష్టసుఖాలు ఇంకోళ్ళకు చెప్పుకొని, ఎట్లాగో రోజులుపోగొట్టడానికి చేరువైన్ని డాక్టర్ దగ్గరకు.

నలుగురూ రావడంతోనే మర్యాద చేసి డాక్టరన్నాడు—"మిత్రులారా! నా విజ్ఞానరంగంలో వ్యాసంగం చేస్తూ నేను కనిపెట్టిన ఒక కొత్త విషయాన్ని పరీక్షించుకు చేయను మీ తోడ్పాటుకావాలి. ఏమంటారు?" అంటూనే లోపలికిపోయినాడు.

వాళ్ళనుకున్నారు—"పాలీసులాకో, చచ్చినవలికి పిల్లో—ఏకొంకటితెచ్చి భూతద్దంపెట్టుకొని చూస్తూ ఒకఉపన్యాసంవిస్తాడు. ఇటువంటిది ఇదివరకెన్ని మామాలేగా!" అని.

ఇంతలోనే ఒక పెద్ద నల్లటిపుస్తకం చేతబట్టుకొని డాక్టరువచ్చాడు. పుస్తకం తెరిచి దాని లోపలినుంచి—ఆయనలోనుంచి ఒక ఎండిపోయిన రోజాపువ్వు తీసాడు. ఏనాటిదో, గులాబిపువ్వు కోవాన్ని చూడటానికే. అట్టకెంటుకుపోయి బూజుపట్టి నలిగిపోయి ఉంది. అవువ్వు.

నిట్టూరుస్తూ డాక్టరన్నాడు దాన్ని చూపిస్తూ—"దూరంగా! —ఇది— ఈ ఎండిపోయిన ఈబూజిపడిన ఆపువ్వు ఆహా గాలిలో ఈపువ్వు—యాభైయ్యైదేళ్లకిందట నిజంగా కనిపించిన రోజా, ఆపువ్వు వాడిపోయినప్పటికీ యాభైయ్యైదు సంవత్సరాలైంది.

[కేసులున్నాయని తెలిసి ఒకయువతి చిత్రపటం ఉంది.]

అపటంలో కనబడే "తాయారు" ఇచ్చింది నీకీపువ్వు. మావివాహ వేళ దీన్నిధరిస్తామనుకున్నాను. ఆవిడమరణంవల్ల నాకొఅదృష్టం పట్టలేదు. ఈయాభైఏండ్లనుంచి వాలనుంచి దీన్ని ఈపుస్తకంలో భద్రపరుకొని ఉంచాను. అప్పటిదే ఇప్పుడు నీయీపూవు వికసించినట్లుగా ఇప్పుడు మళ్ళీవికసిస్తుందంటే మీరునమ్ముతారా?"

అమ్మాళ్ అన్నది—"వాలు— మళ్లీ దాని ముసలితనం బయటపడ్డట్టే మిక్కలిబండారులు, ఇది ఆరోజు మీనుంచి విన్నాను."

"అయితే ఇటుచూడు" అన్నాడుడాక్టరు. అక్కడ బల్లమీద ఒకగాజుపాత్రుంది. దానిలో నీటిలాంటి ద్రవం. దానిలోనీ నీటిలోఎండిపోయిన పువ్వుని పడేశాడు. క్రమక్రమంగా రేకులన్నీ ఎదిగి, జీవకళ పొందుతూ, బాదిరంగుపోయి, జీవకళ పొందుకుంది. ఎర్రటి పువ్వువెలుగుతో వికసించింది. పక్షి పువ్వులాంటి సువాసన. కాంతితో, ఇప్పుడు మళ్ళీఎట్లాగున్నా ఇప్పుడు ఆనాడు "తాయారు" తనచేత్తోఇచ్చిన రోజా పువ్వు అచ్చంగా అలాగే ఉంది.

అనలుగురూ అన్నారు వింతగా—"ఏకోయారు—భలేమోసం—చేశావే. నిజంచెప్పు. ఏందీచిత్రం?"

డాక్టరన్నాడు—"వయసు—బుగ్గ— అని చెప్పంగా ఎప్పుడైనావిన్నారా?"

"విన్నాను" అన్నారందరూ.

"అనుకోవడమే గాని" దాన్నికనుక్కున్న వాళ్ళెవరూ లేరు. నాన్నేసహజంగా ఒకడు మాత్రం దానిని గనుక్కొని— దానిరసం పంపాడు నాకు: ఇది అదే" అని డాక్టరు బాటిల్ చూపాడు.

కణ్ణు నమ్మలేదు డాక్టరుమాటలు. అన్నాడుకదా "ఈరసం మానవ శరీరంమీద ఏం పని చేస్తుంది?"

"కణ్ణూ! ఏంపనిచేస్తుందో మీకే తెలుస్తుంది. నాన్నేహితుడైన మీ అందరికీ, వృద్ధాప్యంపోయి మంచియౌవనం సంప్రాప్తి మాతుంది. నాకుటాక్సు! నాకాలం తీరిపోయింది. యౌవనం కావాలని నాకేమీ కోంత లేదు. మీరంతా యిష్టపడ్డారంటే, ఇది మీమీద ఏంపనిచేస్తుందో పరీక్షచేస్తూమాత్రం ఉంటాను," అన్నాడు డాక్టరు. అంటూనే నాలుగుగ్లాసులో పోశాడారసం. నురుగులు తేలిగా, బుడగలు లోపలినుంచి పైకి పొంగివస్తున్నాయి. కమ్మని వాసన ఘుమఘుమలాడుతున్నది. ఆ నలుగురూ— ఆవ్యాయంగా ఒక్కసారి గటుక్కున ఎప్పుడెప్పుడు తాగుదామా...

"వికానించండర్రా! ఇన్నాళ్ళ ముసలితనం తుడిచిపెట్టుకుపోవడానికి ఒకక్షణంవున్నా కాదన్న" అంటూ డాక్టరు మళ్లీ గ్లాసులు నింపి యిచ్చాడు.

నలుగురూ ఆందుకొని తాగుతూ ఉంటంగానే పెరిసినవెంట్రుకలు ఒక్కపెట్టున నల్లబడ్డాయి, నిగనిగలాడే శరీరాలు, కళ్ళతులుకంటికళ్లు, ఆసాక్ష్యమైన శరీరదార్ఢ్యం—ఇవన్నీ మళ్ళీ నవమోహనాంగి అయి, తరుణతేజస్సుల్లో ధగధగలాడుతున్నది.

"అమ్మాళ్ ఏమనిచెప్పేది ఆసౌందర్యం! ఆహాహా!" అన్నాడు కణ్ణు.

కృతజ్ఞమాటలు సామాన్యంగా అమ్మాళ్ నవ్వుతూ అందుకునే... ఇంకో తనముఖంలో ఏ మాత్రమైనా ముడతలు లేకుండా ఉంటయ్యా అనుకుంటూ పక్కనే గోడకున్న అద్దంవద్దకు పోయింది.

ఇహ— అముగురిమీద అరసం కూర్చిన వింత చెప్ప శక్యంకాదు. జరాభారం ఎక్కడపోయిందో, ఎప్పుడుపోయిందో, వాళ్ళెరగనే ఎరగరు.

గణేశు— రాజ్యాంగాలను సరిదిద్దడానికి, దేశకోసమంతా విచారణలేకుండా, తన పూర్వపు ఫోరణి మొదలుపెట్టాడు: ఒక రాజ్యాంగంలో రాజకీయక్షన నిబద్ధమైనట్టు— దేశభ్యుదయం, ప్రజాస్వామికం, ప్రభుత్వవిధానం. ఈ మొదలైన విషయాలను గురించి ఉపన్యాసం కొనసాగిస్తున్నాడు ప్రవాహంలాగా.

కణ్ణు— గ్లాసు చేతబట్టుకొని ఉల్లాయిపడుతూ అన్నాడు ఓరుగంటి అమ్మాళ్ మీదికి నిలిచిసిరిపోస్తూ...

అంపబిపూడి వెంకటరత్నంగారు

మా—అన్నట్లు ఉన్నారు. వాళ్ళ అనుగ్రహాన్ని డాక్టరన్నాడు—"కొంచెమాగండి. ఓక మాటచెబుతాను. ఒకసారి యౌవనాన్ని అనుభవించిన వాళ్లు మీరు. అందులో మంచిచెడ్డలు మీరెరుగుదురు. మళ్ళీయౌవనంలో ప్రవేశిస్తున్నారు. ఇది వరకుచేసిన తప్పులు మళ్లీచెయ్యకుండా, యువకులందరికీ ఆదర్శప్రాయంగా, వర్తించాలనేదేమా ఈ కోరిక! లేకపోతే నవ్వులపాలవుతారు."

నలుగురూ వింతగానవ్వారు. ఇదో పెద్ద చద్దువిషయమా, ఈమాత్రం మాకు తెలియదా–అని. డాక్టరు గ్రహించి, "అలాఅయితే తాగండి; నాకూ సంతోషమే" అన్నాడు.

గబగబా నలుగురూ వాల్లగాసులు తీసుకొని గుటుక్కున తాగేశారు. ఖాళీగ్లాసులు బల్లమీద పెట్టారు.

వెంటనే వాళ్ళల్లో మార్పు లారంభమైంది. కాలప్రవాహమువారిమీద ఇదివరకు తెచ్చిపెట్టిన వృద్ధాప్యచిహ్నాలైన ముడతలన్నీ మాయమైపోయి ఒక్కొక్కరిముఖం కొత్తకొత్త తేజంతో వెలుగుతున్నది. ఒకరినొకరు చూసుకుంటూ ఆశ్చర్యపోతూ ఉన్నారు. అమ్మాళ్ ఒ క్కయిగా మంగుగానే పట్టుకుంటూ ఉన్నది. తానెంత యువతో ని భావిస్తున్నదికూడా.

"ఇంకోగ్లాసు, ఇంకోగ్లాసు, ఇంకా కొంచెం ముసలితనం ఉన్నట్లేఉంది." అని కేకలేశారు నలుగురూ.

మీనన్— తూర్పుదీవులకు మందువర్తకం చేస్తూ, వాస్తవాలు తెలిసి రావాలని కలలుకంటున్నాడు. అంత లాభం. అంతా వేస్తున్నాడు నిశితంగా.

అమ్మాళ్—అద్దంలోకి చూస్తూ నిలబడి శరీరమంతా పరీక్షించుకుంటున్నది. వెంట్రుకలు ఒక్కొక్కటే చూసుకుంటున్నది—అన్నీ నల్లబడ్డాయో లేదో అని. అద్దంలోనుంచి వింతగా తనను సౌందర్యంతో ఆశ్చర్యంచూస్తూ, కోపం—ఏమనిలేకుండా నెమ్మదిగా నడుస్తూ, "నువ్వు..." సంతోషంతో ఎవరైనా చూసి చిరునవ్వుతో ప్రేమపూర్వకంగా చూస్తూనే నిలబడింది.

"ఓ ముసలిడాక్టరుగారూ! ఇంకొక్కగ్లాసు తాగించండి నాకు" అన్నది.

"అవస్యంతప్పకుండా, ఇదిగోమళ్లీ నింపుతాను నాలుగుసార్లు" అన్నాడు డాక్టరు.

నలుగురూ నాలుగుగ్లాసులు మళ్లీపుచ్చుకున్నారు. ఈతడవలో నవయౌవనం, ఉడుకు నెత్తురూ పొంగడం మొదలయింది. ముసలితనం, నడివయసు, అన్నీ మరచిపోయినారు. అంతా—ఆదనమే. ప్రపంచాన్ని వినూత్నంగా చూస్తూ కలలుకంటూ కొత్తకొత్త ఊహలు వాళ్ళకు కలుగుతున్నై. ఒక కొత్త లోకంలో తామొక కొత్త జీవులమనివాళ్ళ భావన. అంతేగాని, గతస్మృతిఏమీలేదు. "మేము యువకులం మేము యువతులం" అని వాళ్ళకేకలు—పాతఆర్భాటం.

ముసలితనంఅంటే ఇష్టంలేనట్టుగా, ఆ ముగ్గురూ—ముసలివాళ్లుచేసేచేష్టలను అనుకరిస్తున్నారు పరిహాసపూర్వకంగా. ఒకడు వృద్ధుడిలాగ వంగిపోతూ నడుస్తున్నాడు. ఒకడు చేతులు వణికిస్తున్నాడు. వాళ్ళని చూసి ఆమె కిలకిలనవ్వింది.

ఒకడు హెచ్చరికగా కాస్తోకాస్త కుర్చీలోకూలబడుతున్నాడు. దాపరికంగాటాతో కబ్బుపట్టుకొని ముసలివాడివలె.

డాక్టరు ముసలివాడని గేలిచేస్తున్నారు—నలుగురూ, కాదు మూడు. కణ్ణు గణేశు మీనన్ ముగ్గురూ. అమ్మాళ్ డాక్టరుకుర్చీదగ్గరకుపోయి—"తాతా? లే: నాతో నాట్యమాడటానికి నిలబడగలవా?" అన్నది—నలుగురూ విరగబడి నవ్వారు.

డాక్టరన్నాడు—"నీకునమస్కారం చేస్తాను, నన్ను క్షమించు. నేనుముసలివాణ్ణైపోయినాను. నేను నాట్యంచేయడానికిగాను. బలంచాలదు. తాము కాలంమయింది. నీతోటినాట్యముచేయడమైన మా మా వాంఛితోనే. నాట్యంచేయడానికి అముగ్గురయినా ఇల్లో ఎవ్వరైనా గాని బ్రహ్మానందంతో అంగీకరిస్తారు." కణ్ణు అన్నాడు—"అమ్మాళ్! నేనొస్తున్నా నాట్యానికి."

గణేశు అన్నాడు—"నువ్ కాదు. నువ్ కాదు. ఆవిడతోపాటు నాట్యంచేసేందుకు నేనే." మీనన్ అన్నాడు—"ఆవిడ—నన్నుకోప్పిడి ఇంకోళ్లను పెళ్ళిచేసుకోను, ఆవిడ భయపెట్టకుండా నేనే సాహచర్యాన్ని దానం చేశాను." ముగ్గురూ ఆవిడ చుట్టూ చేరారు.

ఒకడు కొంగుకీచిర ఆవిడ రెండుచేతులూ పట్టుకున్నాడు. ఒకడుఆవిడనోరుమూసి పెట్టి పడబోతున్నాడు. ఇంకొకడు ఆవిడ కూర్చోబెట్టి కేకలను అద్భుతంగా నిలబెట్టుకున్నాడు.

అమ్మాళ్—సిగ్గుపడుతున్నది. తప్పుకోబోతున్నది. చిన్నారిపోతున్నది. నవ్వుతున్నది—నిన్నారి యువతి మాటలకు. అదేచోట ఇట్టే మోహాన్ని రేకెత్తిస్తున్నది. వాళ్ళందరి సమ్మోహనంతో రెచ్చిపోయే ఆమె మరపురాని ముగ్గుర్నీ కాళ్ళకింద తొక్కిపారేస్తున్నది. సౌందర్యరాశికోసం పోటాపోటీలతో మార్పు వ్యాపిస్తుంది. ఈ వింతలో వాళ్ళంతా దాటికి దారిదొరక్కుండా అవుతూ ఉన్నారు.

మూర్ఖుడు అరిగి సమయం చూస్తూ, కనుచికటి, మబ్బులు కమ్మినట్లు ఇదివరకంతా అందంగా అగపడిందని వాళ్ళనిపించింది. "యువ, వాళ్లు యౌవనంలో ఉన్నట్లే— వాళ్ళల్లో పంచుకున్న విషయాలన్నీ అల్లకల్లోలం—అమాయకపు వాంఛక్కురిపుల్లమ్ముత్తులాగనిపిస్తున్నది. అవును, సంపూర్ణంగా ఒక్కరిని గాని అంగీకరించినట్టుగాలేదు. ఇట్లాగపిస్తున్న అడవిలో చేతవాడికిపోతే, ఒళ్ళు తెలియక, మండిపడుతూ, ఒకరొకరు బెదిరించుకుంటూ, నిప్పులుకురిపించు ప్రులతో చూసుకుంటున్నారు ముగ్గురూ. ముగ్గురూ ఆవిడను పట్టువదలకుండానే ఒకరిగొంతుక నొకరు నొక్కుతున్నారు. ఆజత్తడిలో అటుసెట్టుకొని ఇటుసెట్టుకొని ఖల్లనుపడేశారు. 'వయసు బుగ్గ' రసంఉన్నలోటా కిందపడి తొయ్యిచక్క లయింది. రసం నేలమీదపడి కింద పడిపోయింది. ఆదివరకే ఇంకొకప్పుడే నుంచి కిందపడ్డ సీతాకోకచిలుక ఒకటి నేలమీదిరసం తడిసిపోగా, రెక్కలారిలేచి ఎగిరి డాక్టరు తలమీద వాలింది.

అప్పుడు డాక్టరన్నాడు, "అమ్మాళ్! కాదు ఆగండి! సంబరం. మీరిగాదా లేదా తెలుస్తుందిలే!" అదివిని నలుగురూ నిర్విణ్ణులైనిలిచారు. ఒకచోటపోతున్నారు. వాళ్లయౌవనమంతా కొమ్మవణికిపోయి రూపం తయారవుతున్నట్టుగా భ్రమపడుతున్నారు. కొన్నికొండకుచిట్టం పడుతుంటే— అయాకాశాకారింత మెరుపు మళ్ళీ పొంగుత్తి నాకటుకలు సంపాదించుకుంటూ చూస్తున్నారు. డాక్టరచేతిమీద వాలిన సీతాకోకచిలుకను చూస్తున్నారు వాళ్లు. వాళ్ళుకుర్చీల్లో ఆయాసం తీర్చుకున్నట్టుగా కూర్చున్నారు.

"హాం! నాతాయారిచ్చిన ఆభాగ్యముకు మళ్లీనాడైపోతున్నది." అన్నాడు డాక్టరు పువ్వునికనుపించిపుత్తుంతూ. నిజంగా అది వాడిపోతున్నది. చుట్టూ ఉన్న అందులోరూ మార్పులకు చాలా ఉండంగానే, ముదుసలిని, ఎండిపోయి, పుస్తకంలోనుంచి తీసినట్లే ఉండింది. అందుకని ఊరుకుంది. ఇంకా ఏమన్నాలేదని తెలియకపోయింది డాక్టరుగారికి.

"ఇదిఇట్లాఉండవద్దే వాసనమన్నారం" అని డాక్టర్ దాన్ని తనలెండు పెదవులమధ్య పెట్టుకోని నిలుచున్నాడు. అంతలో ఆతని తలమీద సీతాకోకచిలుక పడిపోయింది. ఆ నలుగురూ మళ్ళీఅనుభవించారు. వాళ్ల శరీరాలమీదా ముడతలు మళ్లీ ప్రవేశించాయి. ఒకరినొకరు చూసుకుంటూ ముసలివాళ్లు పనిచేయలేకపోతున్నారు. "ఇంతలోనే మళ్లీమా ముసలివాళ్ళమైనామా?" అనిఅన్నారు నలుగురూ.

నిజానికి వాళ్లు ముసలివాళ్లు అయినారు. "నేనీ యువతిని పొంగివచ్చిన అమ్మాళ్ చేతులు కనిపిస్తూ, తలవంచి, 'నా ముసలితనం ఇవాళ ఎవరికీ ఒద్దు. నాకు చచ్చిపోతే బాగుండు'" అనిభయపడుతున్నది.

డాక్టరన్నాడు—"మిత్రులారా! మీరు మళ్లీ ముసలివాళ్ళయినారు. వృథాగా రసమంతా నేలపాలయిపోయిందికదా. పోనీయ్—దానికోసం నేనేమీవిచారపడను. ఆ 'వయసుబుగ్గ' నచ్చినామింట్లోనే ఉన్నా, నాకోసంకాదు నాకు అక్కరలేదు. ఆతికొత్త యౌవనంకోసం నాకాళ్లమీద నిలబడి దానిమీదనే ఎవరికైనా చోటిస్తే పోతున్నా నేను."

డాక్టర్ చెయ్యదల్చిన పాఠం ఆ నలుగురికీ బుర్రకూ ఎక్కనేలేదు. ఆ "వయసుబుగ్గ" ఉండే స్థానం తెలుసుకొని, అక్కడికి ప్రయాణమైపోయి పొద్దస్తమానం అందులో మునుగుతూ తేల్తూ ఉండాలని వాళ్ళసంకల్పం.

—

క్రిస్మస్ మరియు క్రొత్తసంవత్సరపు సెలవులలో తగ్గింపులు

ఈరైల్వేలో లోకల్‌గాను, త్రూగాను టిక్కెట్లుకొనువారికి 14మొదలు 31 డిసెంబరు 1940 తేదివరకు యీక్రింది రేట్లకు తగ్గింపు రిటర్ను టిక్కెట్లు యివ్వబడును.

1, 2 తరగతులు రానుపోను ఒక ప్రయాణపు చార్జికి 1 1/3 రెట్లు
3వ తరగతి, రానుపోను ఒక ప్రయాణపు చార్జికి 1 3/4 రెట్లు

పిల్లలకు తగ్గ పుధరలలో సగముమాత్రము

కాని మైలేజి ప్రకారము యీక్రింది కనీసము చార్జికన్న తక్కువ యుండకూడదు. 1వ, తరగతి రు 16/13/- 2వ తరగతి 8/7/- 3వ తరగతి 3/3/- ఈటిక్కెట్లతో తిరుగు ప్రయాణము 14 జనవరి 1941 తేదిన 24 గంటలకు పూర్తికావలయును.

ఇతర వివరములకు:-

మీకు దగ్గరి స్టేషనుమాస్టరు
లేక
చీఫ్ కమర్షియల్ మేనేజరు
ని. గ. స్టే. నిజాంస్టేటు రైల్వే

ఆంధ్రభారత కాంగ్రెసునందును, యితర ప్రదర్శనములందును అనేకమెడల్సు బంగారు, వెండిపతకములను, యోగ్యతాపత్రములను పొందినది.

(100 సంవత్సరముల జయము)

డా॥ వామన్ గోపాల్

సార్సపరిల్లా

దేశకాలములయందు యిది మంచి రక్తశుద్ధి ద్రావకమని నిరూపించినారు.

ఇది రక్తమును శుద్ధిచేయుటయేగాక వృద్ధిపరచును. శరీరముపైనుండు వల్లనొప్పులను పోగొట్టును. దేహముమీద వచ్చు గజ్జలు, పుండ్లు, సవాయి, బద్ధకము, కీళ్లనొప్పులు, కాళ్లుచేతులు వాపు మొదలగు వ్యాధులలోను, వాతములందును బాగుగా పనిచేయును.

వెల సీసా 1-4-0 పోస్టుఖర్చులు వేరు.

ఏజంటు: యం. డి. దత్తాత్రేయ అండ్ కో,
సుల్తాన్‌బజారు, రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు—దక్కన్

వీర్యస్తంభనరసాయనము
5 గంటలు వీర్యము ఆపును

కలరానికి తియ్యనిదియు, సోమరితనము, నరములబలహీనత, స్వప్నస్ఖలనము, శీఘ్రస్ఖలనము మొదలగు వానిని పోగొట్టును. దేహమునకు పుష్టియు, కామశక్తియు వృద్ధిపరచును. 26 సంవత్సరములనుండి అనేకమంది రాజులు, జమీందారులు, ఆఫీసర్లు మొదలగువారు వాడి సుఖమును పొందినారు. 40 దినముల మాత్రలు రు. 2-0-0 లు. వి. పి. ఖర్చులు రు. 0-8-0 లు. కట్లు, మత్తుపదార్థములు లేవు.

డాక్టర్ రత్నం అండ్ సన్సు మెడికల్ హాల్. 252 బి. పలకపేట, హైద్రాబాదు-దక్కన్

డా॥ పట్టాభిగారి షష్టిపూర్తి

పాల్వంచ తాలూకా ఆంధ్రజన సంఘతీర్మానము

స్వస్తిశ్రీవిక్రమనామ సం॥ కార్తిక బ॥ ౧౦ ఆదివారమురోజు సరియగు చు ౨౦-౨-౫౦ ఫ సరియైన డి-౨౪-౧౧-౪౦ తారీకున అఖిలభారతదేశ నాయకులగు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారి షష్టిపూర్తి జన్మదినోత్సవసందర్భమున నిజాంరాష్ట్ర ఆంధ్ర మహాజన పాల్వంచతాలూకా కార్యనిర్వాహక సంఘము వారు బూర్గంపహాడులో శ్రీయుత రేపాక వెంకటరత్నంశ్రేష్ఠిగారిఅధ్యక్షతక్రింద సమావేశమై ఈతీర్మానము నామోదించినారు. "విఖ్యాతభారతనాయకులును, అఖిలాంధ్రదేశమునకు భూషణప్రాయులగు శ్రీయుత డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులు గారిషష్టిపూర్తి మహోత్సవసందర్భమున యీసభవారు తమహృదయపూర్వకమగు అభినందనములను సమర్పించుచు శ్రీవారి కిపరమేశ్వరుడు ఆయురారోగ్య దేశసేవా శక్తిసామర్థ్యముల నొసంగుగాకయని ప్రార్థించుచున్నాము",

ఈతీర్మానమును పేమందరము ఏకగ్రీవము గా అంగీకరించి శ్రీయుత డాక్టర్ భో. పట్టాభి సీతారామయ్యపంతులుగారికి ఒకకాపీయున్ను, ప్రచురణార్థము గోలకొండపత్రికాసంపాదకునకు ఒక కాపీయున్ను ఆంధ్రపత్రికాసంపాదకునకు ఒక కాపీయును పంపించగలందులకు ఈసంఘ కార్యదర్శిగారిని కోరనైనది,

రేపాక వెంకటరత్నం
అధ్యక్షులు

పెద్దేముల్

విద్యాసౌకర్యము

(ఒకవిలేఖరి)

ఈగ్రామం చించోలి తాలూకాలో చేరినది. యిక్కడ పోలీసుఅమీను కచ్చేరి, టపాలుఖాన, బాలుర ప్రాథమిక పాఠశాల స్త్రీలపాఠశాల కలవు, హరిజన మిషనువారిబడిగలదు ఒక రాత్రిపాఠశాల బాధ్రపద శు॥౫ తా॥ ౧-౧౨-౪౯నాటి నుండి శంకర్ మోహన్‌లాల్‌గారి స్వంతఖర్చుల తో వీరిగృహమందు జరుప బడుచున్నది. ఉచితముగా విద్య నేర్పబడును. మరియుబీదలకు పలకలు పుస్తకాలు వగయిరా ఉచితంగాయిచ్చి విద్య నేర్పించ బడుచున్నది. సర్కారిబడిలో 3 గురుపంతుళ్లు ఒకనేవకుడు ప్రతిమాసం ౧౪౦రూపాయల ఖర్చు, విద్యాభ్యాసమునుగురించి సర్కారువారు వ్యయపరచుచున్నారు. కానిబడిలో పంతుళ్లఅశ్రద్ధవలన విద్యలేనందున చాలమంది పిల్లలు బడిమానుకొన్నట్లు బడిపరిస్థితులు కుదిరెనట్లు కువిద్య చెడిపోకుండ వారివారి తల్లిదండ్రులు వేరే ఖానిగిపంతుళ్ళనుపెట్టి విద్య నేర్పించుచున్నారు

నల్లగొండ

కీ. శే. గం. రఘునాథ రావుగారు

గా హై ౧౩౫౦ ఫ. తేదిన కొలనుపాక జాగీరుదారుపురస్థులును, దేశాభిమానియునగు కీ-శే- గంగరాజు రఘునాథరావుగారి అకాలమరణవార్త తెలిసివారిబంధువర్గములో మరియు జిల్లా సంఘసభ్యులలో కలుగిన విచారమునకు మేము అంతులేదు.

నేటిసాయంత్రం ౫గంటలకు నల్లగొండ ఆంధ్రజన సంఘకార్యనిర్వాహకవర్గ సమావేశమున శ్రీ ముత యం. నారాయణ రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై ఈక్రిందితీర్మానము అత్యంతవిచారంతో అంగీకరింపబడెను. "నల్లగొండ జిల్లా ఆంధ్రజన సంఘ గతకార్యనిర్వాహకవర్గ సభ్యులును, జనగామతాలూకా ప్రతినిధులు, ఆంధ్రభాషాభిమానియు, నవయువకులును, ఉత్సాహపూరితులునగు కీ. శే. గంగరాజు రఘునాథరావు దేశపాండ్య కొలిపాకజాగీరుగారి అకాల మరణమునుగురించి ఈసభవారు తమయొక్క విషాదమును తెలియజేయుచు, వారిఆత్మకుశాంతి చేకూరుగాకయని పరమేశ్వరుని ప్రార్థించుచు, వారి కుటుంబము పట్ల సానుభూతిని తెలుపుచున్నాము.

ఇట్లు
కే. వెంకట రాంరావు
౨౦-౨-౫౦ ఫ.   జిల్లాసంఘకార్యదర్శి

కోళ్లు గొర్రెలు వెట్టిబేగారి జాగీరు

శ్రీయుత నిజాంరాష్ట్రజాగీరు సంస్కరణకార్యదర్శి గారి సన్నిధికి.

మహాశయా

మాగ్రామము మూసాపేట (తా॥ ఆంగో...) బందోబస్తుఅయినను పాలనావిధానమునిరంకుశము ప్రభుత్వశాసనములు జాగీరురైతులకై కావించబడినవి. ఏమాత్రము పాటింపబడవు మాకష్టము లవర్ణనాతీతము.

బంచరాయి రాష్ట్రమందంతటను తీసుకొనకూడదని శ్రీప్రభువుగారు ఆజ్ఞాపించినను మా నుండితీసుకొనబడుచున్నది.

మాల్గుజారీపన్నులు ఖిస్తులు, ఖాల్సాలో చెల్లించుకాలములోనే జాగీరులలో చెల్లించవలయునని గస్తీ ౭ బాపతు, ౧౩౪౪ ఫ. ద్వారా గావించినను, మావద్ద పైర్లుకోసిరాని మాసము లోపల నేచెల్లించుటకు నిర్బంధించి వసూల్ చేయుచు, మరియుపంటకోయునప్పుడే మాలు తిమ్మా జమానలు తీసుకొనుచున్నారు. ఇందుచే ముఖ్యముగ మాలుధరవచ్చినప్పుడు అమ్ముకొనజాలకయు సుంగుగి నేసాహుకార్లకు ధాన్యమునిప్పుటయు తక్కువధరలకు అమ్ముటతటస్థించుచున్నది.

ప్రతిసంవత్సరము ప్రతియింటినుండియు గసలునకు ఒక్కొక్కటివంతున సంవత్సరమునకురెండు కోళ్ళవంతున తీసుకొనుటయు మరియు కుర్మవారివద్ద ౭ బక్రీలకు ౬ మేకలమునకు ౬ దసరాకు ౨ కందురుకు మొత్తము ౧౬ ఇవికాక అవసరమునుబట్టి మరికొన్నితీసుకొనుటయు ప్రతిసలము ఇవ్వటలేదు.

వ్యాపారస్థులవద్ద దుకాణములకు చిట్టీలువ్రాసి సామానుతెప్పించుకొనుటయు వాటిక్రతిఫలము స్వకమముగయివ్వక పోవుటయు జరుగుచున్నది

విరాసతుల ఆస్తులను యిండ్లకట్టుకొనుటకు యిజాజతుకోరినప్పుడును నజరానాలు పొందుబడుగలదు.

లోకల్‌ఫండు వసూల్ వేయుట మాత్రమే కాని లోకల్‌ఫండునుంచి ఒక్కపాఠశాలకాని మంచినీటిబావులుకాని వైద్యసహాయ్యముకానిఏవిధమైనప్రజోపయోగకార్యములకు ఒక్కపైసయైనఉపయోగపర్చుటలేదు.

గాయరాన్ పశువులు మేయుటకుబొత్తిగ లేదు, ఏమాత్రమైనయున్నదో పశువులకుఉపయోగపడనిరాళ్ళ గడ్డిమొలవనిచవుడు భూములు కలవు.

ప్రభుత్వమువారు గతకొలది సంవత్సరముల నుండి ప్రతివత్సరము రూపాయలు రెండు, మూడు వాల్గుఅణాల మాఫీలనొసగి జాగీరురైతులను

బహిరంగ లేఖ

శివ్వవాణిలో "గౌరుపాల్కుర్తి ... యకులు ..." ... శ్రీ ... కే. కేశవరావుగారికి

మహాశయా!

పవాతనేతల విమర్శించుటకుదొరికిన అవకాశమును వెంటనేఉపయోగించుకొన్న మీసాహసమును స్ఫూర్తికిమిమ్ము అభినందించవలసిందేకాని, మీవిమర్శశాస్త్రీయముగాలేనందుకు విచారించవలసి వచ్చుచున్నది. విమర్శకుడు ఎప్పుడూప్రతిపక్షనిష్పక్షపాతంగాదూషించరాదు మీవిమర్శకొంతవరకు బాగానేఉండవచ్చునేమోకాని మీరుఉపయోగించినభాష, వ్యక్తిదూషణ, అసభ్యమైనవిమర్శగాపరిణమింపజేసింది అయ్యా! "ప్రతిపక్షినిత్తిట్టేటప్పుడు ఎంతవరకుసంతృప్తిపడక ఏహ్యభావం స్త్రీ స్వభావంకదండీ!" ప్రతిపక్షినివిమర్శించి విమర్శించి సంతృప్తిపడక వ్యక్తిదూషణకు పాల్పడిన మీహ్యభావముకూడా ఆకోవలోనిదేనని అనుమానిస్తున్నందుకు క్షమింతురుగాక!

అయ్యా! మీరుసనాతనులేకదా! శాస్త్రకోవిదులనికూడామీవిమర్శలవల్లగ్రహించగలిగాము తప్పకుండా ... కూడా ... చూచే యింతగావిమర్శించినారుఏమిటో, ... "లోకుస్వాతంత్ర్య ..." ... పటలేదేం? అంతతోనే మీవిమర్శను ... శ్రద్ధతో ... అయ్యా! ఇంతచేసి తమరంతేగారు తమరుకూడా, యింతతెలిసీ మరల దేశసేవ చేశారు. "తెలుగునాంధ్రనాయకులగాక" అని తమవిమర్శకు శీర్షికగాపెట్టుకున్నారేం? పొరపాటుపడ్డారే మీపాపం!

సరే! మీవిమర్శలోపొందుపరచినవిషయాలలోచాలావరకు అసత్యములవిచారాలాయిందని అనుకుంటున్నారేం!... ఏమంటారు? మీరుసన్మానపత్రముమాటలేదనుకుంటారు. నిజమే గారు!

ఇట్లు.
ఖమ్మంమెట్టు.
డి॥ ౨౫-౧౧-౧౯౪౦ } యస్, పాపారావు

నొసగుటకు ప్రభుత్వమువారు ఆజ్ఞాపించినను ఒకవత్సరమైన మాఫీనొసగలేదు.
(రఘుమంది హిందూ ముస్లింరైతుల అంగుష్ఠపు గుర్తులతో పంపబడినది)

కొత్త ... యం

(గ్రంథాలయ స్థాపన)
(ఒకవిలేఖరి)

ఈగ్రామము నాగర్‌కర్నూలుతాలూకాలో ... జనసంఖ్య ౨౦౦౦. ఇచటనాయకులు గారినాయకులగు శ్రీచంద్రయ్యగుప్తవిద్యార్థి ... యొక్క ఫలితముగా నొక ఆంధ్ర గ్రంథాలయము స్థాపింపబడినది.

మౌల్వీఅబ్దుల్ అలీ తహసీల్దారు అధ్యక్షతన విద్యావిషయిక సమావేశముజరిగెను. శ్రీచంద్రయ్యగుప్త విద్యార్థి జాగ్రత్తయిల ... పూర్వమాలవర్ణించిరి. శ్రీయుత ... గారు ఆరోగ్యము అతిబాల్యవివాహమును గురించి వివరించిరి. ... సంపూర్ణ రామచంద్ర రావుగారు సాతాపురము విద్యవలన ..., విద్యార్జనకు గ్రంథాలయములెట్లుపకరించునో విపులముగా ఉపన్యసించిరి. ... వరకు అధ్యక్షులవారు గ్రంథాలయావశ్యకతను సూచించినపిమ్మట దండాపట్టు నిర్ణయింపబడెను. ... రెడ్డిప్రముఖులు ౧౧౦ రూపాయలు ౧౦ బాలను వ్రాసి ...ముచేసిరి.

...పం

టోలుగేట్లు బాధ

(ఒక విలేఖరి)

గత అయిదారు సంవత్సరములనుండి యిప్పటి టోలుగేట్లపాట ... మాజరుగుచున్నవి ... వాళ్ళు మునిసిపాలిటీ సన్ను చెల్లించి పైనున్నతీసుకొనినతరువాత టోలుగేటు చార్జీకట్టవలసినఆగత్యము లేదుకాని, యీ సంవత్సరము గతనెలారెండు ... నుండి పైసె న్నులున్న బండ్లనుకూడా ... చీటీలనాలుచేస్తూన్నారు. ఇదిచాలాఘోరము పైఅధికారులకు తెలియజేసుకున్నారు ... వేడుకొన్నారు. ఆంధ్రమహాసభవారితో మొర పెట్టుకున్నారు. ... ఆలస్యమైనకొద్ది ... శ్రద్ధవహించి యీ ... వెంటనే తొలగింపవలయును.

ఆరెవన్ పండ్ల బ్రష్
పండ్లను ... పరిశుభ్రముగా ఉంచె.

మీకు కావలెనా?

వెల స్వల్పము   బల మధికము

ఆయిల్ ఇంజనులు
రైసు మిల్లులు
హాల్లర్సు
పిండి గిర్నీలు
గానుగలు
ఎలక్ట్రిక్ మోటర్లు

బెల్టింగులు
బేరింగులు
పుల్లీలు
పైపు ఫిటింగులు
పంపింగుసెట్టులు
స్ప్రేపైంటింగుసెట్టులు

మరియుయింకా అన్నిరకముల మిషన్ సామానులకు ఈక్రిందివారినివిచారించండి.

హెచ్ యస్. వారక్
శాస్త్రిబాయి అండు కో, బొంబాయివారి ఏజంటు.
కింగ్సువే ... ... శికింద్రాబాదు-దక్కన్
క్రొత్తగాగిర్నీలు వగైరా ఏర్పాటుచేయువారికి సలహా ఉచితముగాయివ్వబడును-

ఆంధ్ర ఇన్షూరెన్సు కంపెని
(లిమిటెడ్)
హెడ్ ఆఫీసు:-మచిలీపట్నము.

అత్యల్పమగు రేట్లతో అత్యధికమయిన హామీనిచ్చు "ఆంధ్ర" ను ఆర్థికబలంగలిగి వృద్ధి ... తగుపాలిసీనిదాయం కలవారికీనూ ... భీమాచేయుటకు అందుబాటులోనున్నది ఆంధ్రభీమాసంస్థగదా.

మాయభివృద్ధిని గాంచుడు.

సంవత్సరము		క్రొత్త వ్యాపారం.	ప్రీమియం రాబడి.	నిధి.
1927	..	రూ. 6,32,500	రూ. 44,330	రూ. 29,000
1930	..	,, 13,73,500	,, 1,93,000	,, 2,15,000
1933		,, 19,42,000	,, 3,98,000	,, 7,16,000
1935		,, 27,10,000	,, 4,60,900	,, 11,57,000
1939	..	,, 35,29,000	,, 8,06,500	,, 26,30,000

రూ. 14 లక్షలు సర్కారువారియొద్దను, వారంగీకరించిన సెక్యూరిటీలలోను ఉంచబడినవి. అనుబంధమున్న నిజాం ... రూ.1,60,00,000 మీరుభీమాచేయుటయేగాక, మీ ... మిత్రులచే మాఎద్దభీమాచేయింపుడు.

... ఏజంట్లు నిజాంరాష్ట్రమునందంతటను కావలెను.
వివరములకు వెంటనే క్రిందివారికివ్రాయుడు.

గాదేపల్లి జగన్నాథం,
... ఏజంట్
కింగ్సువే, సికింద్రాబాదు.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర మార్గశిరశు॥ 3

సోమవారము

జిల్లా పోలీసు నివేదిక

౧౩౪౯ ఫసలీ సంవత్సరపు జిల్లాపోలీసు నివేదికను అందుకొన్నాము. ఇంచుమించు సకాలానికే వచ్చినది. ఈ నివేదికాకాలములోనే సత్యాగ్రహాలు ఈరాష్ట్రములో చెలరేగెను. ఈ నివేదికాకాలములో రెండవ విశేషమేమనగా ఖూనీలు ఎక్కువయ్యెను. ఖూనిలు క్రమక్రమముగా ఎక్కువ యగుటను గురించి ప్రభుత్వమువారు బాగుగా విచారణచేయవలెను. హాలిన్సుగారు వరుసగా నాలుగైదు నివేదికలలో దీనిని గురించిన చర్చ చేయుచున్నారు. కాని ఖూనీలు తగ్గుటకు మారుగా ఎక్కువగుచున్నవి. వీటికి తోడుగా చంపుటకుచేయు ప్రయత్నముల సంఖ్యకూడా పెరుగుచున్నది. నివేదికా కాలములో మతకలహాలు తగ్గలేదు. పైగా అవి పెరిగిపోయినవి. తుల్జాపూరు, పరెండా, ముథేడ్, గుల్బర్గా, మోమినాబాదు, నిజామాబాదు, వరంగల్, రాజేశ్వరు, మట్వాడా అను ప్రదేశాలలో హిందూ ముస్లిం యుద్ధాలు జరిగెనని వ్రాసినారు. మతకలహాలు ఏమాత్రమున్నా లేకుండా నిర్మూలించుటకు వీలులేదా? ఇవెందుకు సారవంతముగా వృద్ధియై రాష్ట్రమునకంతయు కళంకమును కలిగించుచున్నవి. పూర్వమిట్టివి లేకుండుటయేల? ఈ ౫, ౬ ఏండ్లలో ఇవి నిత్యాభివృద్ధిగా విజృంభించుటయేల? ఈవిషయములను ఒక పబ్లిక్ కమిషను పెట్టి ప్రజల అభిప్రాయాలుకూడ తీసుకొని ఈరోగానికి సరియైన నిదానము ఏదియో గుర్తించి తొందరగా పట్టెటట్టు ఔషధచికిత్సచేయవలసియుండును. లేకున్న ఈరోగము ముదిరితే చాలాప్రమాదకరముగా నుండును.

"పర్బనీలో కొందరు రోహిలాలు ఒక సమూహముగా యేర్పడి కొన్ని డాకాలుచేసినారు. ఈదొంగల గుంపును స్థానిక పోలీసువారు వశపరచుకొనుటకు శక్తి చాలని వారైరి." అని ఒక వాక్యం ఈనివేదికలో కనబడుచున్నది. ఇదేసందర్భములో ఈ దొంగతనాల అభివృద్ధి పట్టిక ఈవిధముగా నున్నదని తెలుపుట యుక్తముగానుండును:—

డాకాలు	దొంగతనం	కన్నాలు	అల్లరి
Dacoity			Mischief
(౪౭ ఫసలీలో)			
౫౮	౧౪౯	౨౨౪౯	౧౫౪
(మరి ౪౮ ఫసలీలో)			
౧౩౦	౨౨౬	౩౦౩౪	౨౦౩

ఈ అభివృద్ధికి కారణమేమి? రోహిలాలు ఇంత నిర్భీత్యంతో విజృంభించుటయేమి? పోలీసువారికి వారిని పట్టుకొనుటకు ఎందుకు సాధ్యముకాలేదు? పూర్వము రోహిలాలను ఈరాష్ట్రములోకి రానియ్యకుండుటకై నిర్బంధముండెడిది. "హైదరాబాదు రక్షణశాసనము" అనునది సత్యాగ్రహ మేర్పడనున్న కాలములో మన ప్రభుత్వమువారు కావించుచు తుదిసూత్రములో "రోహిలాలపై ఉండినట్టి నిర్బంధాన్ని తొలగించినాము" అని ముక్తసరుగా ఒకసూత్రము చేసివేసిరి. తత్ఫలితంగా రోహిలాల కీరాష్ట్రములో ప్రవేశం అత్యంత సులభమయ్యెను. వారి వడ్డీవ్యాపారం ప్రసిద్ధమైనట్టిది. "ఖరాబ్ వడ్డీ" "పఠాణీతగాదా" అనునవి పల్లెలలో సామెతలై పోయినవి. గ్రామాలలో వీరిలో కొందరు జట్టుగా పర్వడి బంగిపోటు దొంగతనములు చేయుచున్నారంటే అట్టి డాకాలను పోలీసువారు అపలేకపోయినారంటే, మన ప్రభుత్వమువారు పూర్వశాసనము లేవదీసి నిర్బంధము నియమించుట జిల్లాలలోని ఏరలకు ముక్తిహేతువుగా ఉండును.

ప్రతిపోలీసు నివేదికలోను సాధారణంగా "నేరములు చేయుజాతుల" పట్టిక ఒకటుండును. ఇది మొగలాయి పద్ధతి. లంబాడీలు, వడ్డెర్లు, యెరుకల, కురువ, పత్తర్‌వాళ్ళు, పార్ధీలు, దొమ్మర, ఎర్రముష్టి, భముట. యానాది, తెల్లపాములవారు, ఎర్రగొల్ల, కమ్మకాపు, చెంచు ఇవి నేరములుచేయు జాతులట! వీరికి ఇక నిష్కృతిలేనేలేదా? వీరిలో పుట్టినవారంతా దొంగలేనా? వీరిలో మంచివారు పుట్టినను "నేరముచేయు కులమువాడు" అను కళంకాన్ని వహించియే యుండవలెనా? ఈ కుల విచక్షణ తీసివేయవలెను. తప్పు చేసినవారిపైననే నిగరాని ఉంచవలెను. కాని ఇది "నేరపుజాతి" అని నిర్ణయించి అందులో కొందరిని ఏరి నిగరానీ పెట్టుటసరికాదు. ఈ విషయమై మేమిదివరలోనే విమర్శించియుంటిమి.

జిల్లాపోలీసులో మొత్తము రాష్ట్రములో ౧౨,౯౯౯ మంది పోలీసువారున్నారు. సర్ఫేఖాసులో ౧౩౨౫ మంది ఉన్నారు. వీరిపై ఖర్చు ౮౦ లక్షల ౭౨ వేల చిల్లర. సర్ఫేఖాసుపోలీసుపై 3 లక్షల ౬ 3 వేలచిల్లర ఖర్చైనది. ఇవి నివేదికలోని ముఖ్యవిశేషాలు.

సంస్థానాలలోని న్యాయాధికారులు

౨౧ దైనాటి జరీదాలో ఈ విధంగా ఆజ్ఞ ప్రకటింపబడినది.

"సంస్థానికులును, జాగీర్దారులును, తమ ఇలాకాలలో న్యాయాధికారులను నియమించుకొనుటలో కేవలం ఒక్క సంవత్సరానికి మాత్రమే ఉద్యోగులను నియమించుకొని తర్వాత ఖుద్దవృద్ధిగాక కాలము ఒక్కొక్క సంవత్సరం పొడిగించుకొంటూ పోవుచున్నారు. దానివల్ల న్యాయము నిష్పక్షపాతముగా జరుగనేరదు. అందుచేత ఇకముందు ఒకే సంవత్సరం అవ్వగానే, ఆయుద్యోగులను స్థిరపరచవలెను. లేదా తగినట్టి మరొకరిని నియమించవలెను."

ఇది అంతా బాగానేయున్నది. ఏటేట ఉద్యోగం పెంచ్చించుచువచ్చుటలో జాగీర్దారుల చేతులలో మున్సిఫ్, నాజిం మున్నగు న్యాయాధికారులుంటూ యజమానుల కనుసన్నలలో వర్తించుకొందురు. లేకుంటే ఉద్వాసనజరుగును. దీన్ని గమనించి మన ఉన్నత న్యాయస్థానంవారు ఒక్క సంవత్సరం తరువాత అట్టి అధికారులను ఖాయపరచవలెను అన్నారు. కాని అట్లుచేయకుంటే ఇంకొకరిని నియమించుకోవలెను. అయితే ఇది మరల యెప్పటికి ఆటక్రిందికి రాదుకదా? కొత్తవాన్నికూడా ఒకసంవత్సరంచూచి ఖాయంచేసే కాలంవచ్చేవరకు ఇతడు మాకు సరిపోలేదయ్యా, మరొకరిని పరీక్షతీసుకొంటాము అని అంటేయెట్లు! ఈవిషయం స్పష్టంచేయవలెను.

నగరాలంకార సమితి

City improvement Board

నగరాలంకారబోర్డు అను పేరుతో హైదరాబాదు నగరాభివృద్ధికిని గాను ఒక ప్రభుత్వశాఖ ౧౯౧౨లో యేర్పడింది. నగరంలో వీధులవెడల్పుచేసి యిండ్లు పడగొట్టి, సిమెంటుగోడ్లు వేయించి, మురికికాలువల భూగర్భంలో నిర్మించి సిమెంటుయిండ్ల వాడలు కట్టించి నగరాన్ని నందనవనంగా మార్చివేసింది. కాని యిందుకుగాను నేటివరకు ఈ ౨౭ ఏండ్లలో ౨ కోట్ల ౧౨ లక్షల ౭౫ వేల చిల్లర ఖర్చుపెట్టింది. ౧౩౪౮ ఫసలీ నివేదిక మాకందింది. ఆ సంవత్సరంలోమాత్రమే ౨౧ లక్షల ౪౪ వేలచిల్లర ఖర్చు చేశారు. నివేదికలో అనేక పటాలు స్పష్ట కాని గ్రంథమంతా ఆర్టుకాగితం మీద అచ్చువేయడం ప్రజాద్రవ్య నష్టమేగదా. పటాలుకూడా ఒకప్రక్క అచ్చువేసేటందుకు రెండుప్రక్కల అచ్చువేయించెను. విషయములను ముద్రించు భాగం సాధారణ కాగితాలమీద వేయవలెను. ఈయుద్ధకాలంలో చిత్తుకాగితాలు కనపడ్డగా వాటు మన ప్రభుత్వము ఆక్షేపము నీవిధంగా వాడి ఈ దుబారాఖర్చు ఎందుకు చేసెనో?

గద్వాల దత్తస్వీకార మహోత్సవము

మరికొన్ని విశేషములు

(విశేషరి)

౧౯ డై మంగళవారము

నేడు మధ్యాహ్నపు రైలులో సుమారు పన్నెండు గంటలవరకు నగరమునుండి రాజాబహాదరు వేంకటరామారెడ్డి ఓ బి ఇ. ముబ్బాక, గొంతి సంస్థానాధీశ్వరులును శ్రీ పింగిలి జగన్మోహనరెడ్డిగారును మరియు ఇతర రెడ్డిమహాశయులును, కొందరు మహిళామణులును గద్వాల మహారాజాగారి, దత్తస్వీకార పట్టాభిషేక మహోత్సవమునకై, శ్రీశ్రీ మహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మ అమ్మగారివలన ఆహూతులై గద్వాలస్టేషనులో దిగిరి. (వచ్చిన ఇతరమహాశయులపేరు లిదివరలోని వార్తలలో ముద్రింపబడెను) స్థానికాధికారులును, శ్రీమతి నాగోజీరావు సతిగారును మహారాణీగారిపక్షమున అతిథులకును అతిథురాండ్రకును స్వాగత మొసగి గద్వాలరాజధానిలో వారికొరకై నిర్ణీతములయియున్న బసలలో విడిదిగ నించిరి. అతిథివర్గమువారు విడిసినబసలేకాక నగరమంతయు రంగురంగుల తోరణములతోను, ఇంగ్లీషులోను తెలుగులోను ఉత్సవప్రకటన వచనములుగల కమానులతోను అలంకరింపబడి కన్నులవిందు గావించుచుండెను.

౧౬ డై బుధవారము

ఈదినము తెల్లవారుజామున నాలుగున్నరగంటలనుండియే మంగళవాయిద్యముల వీనులవిందుగా నారంభమై అతిథులనంగర మేల్కొలిపెను. మహారాజాగారి మంగళస్నానవిధి ౫ గంటలకారంభమై ఊరేగింపులు వైభవముగాజరిగినతరువాత దత్తస్వీకారమహోత్సవము జరిగినది—ఈసందర్భమున కోటలో గొప్ప సమావేశము శోభావంతముగా కూడినది— వివిధసంస్థానముల ప్రతినిధులును, గొప్పవారగు మిత్రులవలనను కానుకలు, శ్రీమహారాజాగారికి అర్పింపబడెను— తరువాత ౧౦గంటలవేళ పట్టాభిషేకము సభ జరిగినది— సంస్థానపు సేనావారములును, ప్రజాసమూహములును, గొప్పవారగు అతిథులును, రాజబంధువులును, మిత్రులును అచ్చటనుండిరి. నిర్ణీతసమయమునకు శ్రీకృష్ణరామభూపాలుడు రాజకీవిలో దయచేసి దివ్యాసనమును స్వీకరించిరి. రాజలాంఛనములన్నియు జరుపబడెను. కానుకలర్పింపబడినవి. నృత్తగీతవాద్యములు మనోహరముగా సాగిన పిదప ౧౨ గంటలవేళ కార్యక్రమము సమాప్తమైనది—

మధ్యాహ్నము విందులుజరిగెను. సాయంత్రము శ్రీమహారాజాగారి ఊరేగింపు వైభవముగా నడచినది—దీనిలో నాలుగేనుగులు, ఒకఒంటెయు నుండుట ప్రత్యేకవిషయము—రాత్రి ఎనిమిదిగంటలతర్వాత లింగంబాగు సమీపమున ప్రత్యేకముగానిలుపబడిన డేరాలో అందరికిని విందుజరిగెను—శ్రీమహారాజాగారి సందర్భమున చక్రవర్తిగారికిని, హ—ఘ—ఇ. నిజాంప్రభుప్రసన్నకు ఆరోగ్యవిజయాదులకై ఆంగ్లసాంప్రదాయానుసారము ఇంగ్లిషుభాషలో ప్రతిపాదనము చేసిరి. స్థానికాధికారులు ఆమోదముతెల్పుచు గ్రహించిరి. తరువాత రాజాబహాదరువేంకటరామారెడ్డిగారు గద్వాలసంస్థానముయొక్క పూర్వగౌరవమును గురించియు, శ్రీమహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ అమ్మగారి పరిపాలనాకౌశల్యము, శ్రద్ధాదులను గురించియు, ఈఉత్సవములో వారుపడుచున్న శ్రమను గురించియు హ—ఘ—ఇ. ప్రభువుగారి సంస్థానమునకు దత్తస్వీకారమంగీకరించిన యౌదార్యమును గురించియు వివరముగా ప్రసంగముసల్పి సంస్థానమునందు విద్యావ్యాప్తి కావలసిన అవసరమును ముఖ్యముగా స్త్రీవిద్యావ్యాపకమునకుగాను బాలికాపాఠశాల స్థాపించవలసినఅవసరమును మహారాణీగారి విద్యాపోషకత్వమును ప్రకటించిరి తరువాత బాణసంచా కాల్చబడెను. ఈ మంగళకార్యములన్నియు గద్వాలలో సిద్ధముచేయబడినవైయుండియు ఉత్తమ తరగతికి చెందినవిగా నుండుటచూచి అందరును ఆశ్చర్యచకితులైరి.

౧౭ డై గురువారము

నేటిదినము ఉదయముపదిగంటలవేళ దర్బారుసభ సమావేశమయ్యెను. గొప్పవారిందరు సభనలంకరించిరి. జాగీర్దారులపక్షమునను, మాఖుదారులపక్షమునను వినతిపత్రికలు చదువబడి అంగీకృతములయ్యెను. ఆంధ్రకవిశేఖరులు పద్యములజదివిరి ముద్రితప్రతులుపంచిపెట్టబడెను. ఉర్దూలో కవిశేఖరులొకరు పద్యములజదివి వినిపించిరి పన్నెండుగంటలవరకు సభజరిగినది.

సాయంత్రమువేళ లింగముబాగుముందు విశాల మైదానమున షామియానాలో సభసమావేశమైనది. వినోద ఖేలనములలో గెలుపొందినవారందరికిని బహుమాన ప్రధానకార్యము శ్రీ రాజాబహాదరు వేంకటరామారెడ్డిగారికరకమలములతో జరుపబడినది. స్కౌటుబాలురు గద్వాలసంస్థానమును కీర్తించు ప్రత్యేకపద్యములును ఉర్దూభాషలో గానముచేసిరి. శ్రీమహారాణీగారును, మహారాజాగారును ప్రశంసింపబడిరి. స్థానిక పాఠశాలలోపాధ్యాయులును స్కౌటుమాస్టరును తాత్సాహవంతులగు ఆంధ్ర యువకులును కృష్ణయుతఎ. నరసారెడ్డిగారు ఓ.ఏ. కార్యక్రమమునకు ముఖ్యభాగముగాగొని ప్రశంసించిరి. పాఠశాలపక్షమున సంస్థానగౌరవమును ప్రశంసించుచు పద్యములు పాఠశాలోపాధ్యాయులు చదివిరి. ఆంధ్రులగువారందరికిని ఇవి ప్రోత్సాహకరముగా నుండెను.

ఈసాయంత్రమున స్థానిక చరఖాసంఘ ప్రతినిధులును, ఖాదీప్రచారక సంఘ కార్యనిర్వాహకులగు శ్రీనివాసరావు వకీలు హైకోర్టుగారును శ్రీరాజాబహాదరుగారిని దర్శించి, తమకార్య ప్రగతిని నివేదించి సంస్థానమునుండి ప్రోత్సాహమును కోరిరి.

౧౮ డై శుక్రవారము

అతిథులలో పలువురు ఈదినము నగరమునకు వెడలిపోయిరి.

శ్రీరాజాబహాదరుగారును, తాలూకుదారుగారును కలసి, వివాదగ్రస్తవిషయములను సమస్యలను చర్చించిరి. మారిమనీదు వివాదమును తెలిసికొనుటకై వెళ్ళి పరిశీలించిరి. ఖద్దరు కేంద్రమునకున్న సరకుల చూచిరి చెరువుగట్టుపైనుండి తెల్లి స్థానికసందర్భములను కనుగొనిరి.

ఈదిన సాయంత్రము శ్రీ మహారాణీగారు కోటలో స్త్రీల సభను సమావేశపరచిరి శ్రీరాణీగారికుమార్తె పాపన్నపేటరాణీగారు అధ్యక్షపీఠము నలంకరించిరి. స్థానిక బాలికాపాఠశాల విద్యార్థినులు ప్రార్థనసల్పిన తరువాత, ఆంధ్రయువతీమండలి అధ్యక్షురాలగు శ్రీమతి రంగమ్మ ఓబులరెడ్డిగారు మహారాణీగారి సేవావిశేషములను వారి విద్యాపోషకత్వమును ప్రశంసించి పుష్పమాలాలంకృతగాజేసిరి. తరువాత మనరాష్ట్రములోని స్త్రీవిద్యావిషయమున నుపన్యసించిరి. మహారాణీగారు నగరములోని బాలికాపాఠశాలకు చేయుచున్న సహాయమును విశదీకరించి, గద్వాలఉత్తమ స్త్రీ విద్యావ్యాప్తికి కేంద్రముగానుండునట్లు అనుగ్రహింప కోరిరి. అనంతరము శ్రీమతి ఇల్లెందల సరస్వతీదేవిగారు, స్త్రీల యభ్యుదయమునకై సంఘముయొక్క సభలయొక్కయు స్థాపనావశ్యకతను, ఇదివరకే విషయమున తెలంగాణాలో జరిగిన కార్యమును ముందు జరుగవలసినకార్యమును, యువతీమండలి గత అయిదుసంవత్సరములలో చేసినసేవనువివరించి ఈ తెలంగాణాలోని ప్రతిముఖ్యస్థలమునను యువతీసమాజము లేర్పడవలసిన అవసరమును నిరూపించి గద్వాలయందిట్టి మహిళాసంఘమును శ్రీమహారాణీగారి పోషకత్వమున స్థాపింప ప్రార్థించిరి.

తాలూకుదారుగారి కుమార్తెలిరువురును ఉర్దూభాషలో చక్కనివ్యాసముల జదివిరి. వీనిలో శ్రీమహారాణీగారి యోగ్యతావిశేషములుల్లేఖింపబడెను.

ఈసభ సమాప్తమైనతరువాత శ్రీమహారాణీగారు నగరమునుండివచ్చి మహిళామణులకు తమ దివాణములోని గ్రంథాలయమును ఇతరవిశేషములనుచూపి వారినందరి నాదరించి రాత్రి ౧౦గంటలకు దర్బారు పూర్తియైనపిదప వీడ్కోలు ఒసగిరి.

౧౯ డై శనివారము

ఉదయమున ౯గంటలవేళ శ్రీరాజా బహద్దరుగారి బసవద్దికి (౫౦)నంబరు నూలువడకునట్టియు నూదిపనులు చేయునట్టియు గొప్పపనితనముగల హరిజనులు (ఒక స్త్రీ ఒక పురుషుడు) చరఖాసంఘము పక్షమున వచ్చి ప్రదర్శనము జరిపిరి— శ్రీమహారాణీగారుకూడా పెరటూరులో కి ప్లను దీనినితిలకించిరి అతిథులందరు ఆ ప్రదర్శనమును చూచి ప్రశంసించిరి, రాజాబహద్దరుగారు ఖద్దరువస్త్రములనుకొని చరఖాసంఘమును ప్రోత్సహించిరి. ఇతరులును ఖద్దరుబట్టల కొనిరి.

మధ్యాహ్నము భోజనములైన తరువాత అతిథులు, రాజాబహాదరుగారి ప్రత్యేకరైలులో నగరమునకేగిరి. సంస్థానాధికారులు స్టేషనుపైన ఘనముగా వీడ్కోలొసగిరి.

ఈఉత్సవసందర్భములో శ్రీ మహారాణీగారి తరపున అతిథులందరికి మంచిఏర్పాటులు చేయబడియెను బ్రాహ్మణులగువారికి భోజనాదులు శ్రీయుత గండేరావు (జిల్లా నాజము) గారియింట తగుసపర్యలతో జరిగినవి. శ్రీ గుండేరావుగారి సర్వపన్ని అతిథులకు బాగుగాఆదరించి హిందూమహిళాసర్వము సగౌరవముగ నెరవేర్చిరి. శ్రీయుత కేశవరెడ్డిగారు బి ఏ. ఎల్. ఎల్. బి, శ్రీయుత నరసారెడ్డిగారు ఏ గార్లు అతిథుల సౌకర్యములందు నిమగ్నులైరి.

ఉత్సవసందర్భమున వచ్చిన పండితులకు సన్మానము జరిగెను. సంస్థలకు సంభావనలొసగబడెను అతిథులందరికి, తుదకు నౌకరులైనవారికిని వస్త్రములను తగినవిధముగా బహూకరించి, శ్రీమహారాణీగారి విఖ్యాతాంధ్ర సంస్థాన గౌరవము ప్రశంసనీయముగా పాలించిరి.



సూర్యాపేట

మహాత్మానారాయణస్వామిగారి ఆగమనము

(మా విలేఖరి)

౧౯వ నవంబరు ఉదయము శ్రీపండిత బన్సీలాల్ వ్యాసు గారు యంత్రవాద్యముద్వారా మధురమైన భజనతో వైదిక సిద్ధాంతమును ప్రజలకు తెలియ జేసిరి.

౨౦వ నవంబరు బుధవారంనాడు ౧౧గంటలకు ఆర్యసత్యాగ్రహ ప్రధమసర్వాధికారి శ్రీపూజ్య మహాత్మా నారాయణ స్వామిగారు మరియు దక్షిణకేసరి శ్రీమాన్ పూజ్య వినాయకరావు, శ్రీమాన్ పూజ్య దత్తాత్రేయప్రసాదు మరియుపండిత నరేంద్రజీ గారువచ్చినారు. శ్రీఅమరవాది వెంకటనర్సయ్య (మంత్రి) గారిభవనమున నివాసము చేసిరి.

సాయంకాలము ౪ గంటలకు వారి స్వాగతముకై ఎజెరెలఎడ్లబండిని పుష్పమాలలు మరియు మామిడి తోరణములతో అలంకరించిరి. స్థానిక ప్రజలుస్వామి గారి వయస్సునుసంచి రాంఎడ్లను గట్టిస్వాగతము చేసెదమని ఉత్సాహముతో నుండిరి. కాని పోలీసువారు మొదటి నుండియు శాంతిభంగమవునాయని ఆతురత పడుచున్నందున రెండెడ్లనుమాత్రమే కట్టిరి.

౨౦౦ ఆర్యకుమారదళముతో జయధ్వనులు చేయుచు సుమారు ౨౦౦౦ స్థానికజనులు స్వాగతముకై బయలువెడలిరి. వర్తకులందరుకొట్లను మూసివేసి కూలీలుతమపనులను మానివేసి వారి దివ్యదర్శనమునకై మిక్కిలి ఆతురతతో వేచియుండిరి. వీరందరు మిక్కిలి ఉత్సాహముతో పాల్గొనిరి.

స్థానికపోలీసు అమీనాసాహెబుగారు వచ్చి స్వామీజీని బండిమీద స్వాగతముచేయక మోటారుమీద లేక కాలినడకతో తీసుకొని వెళ్లమన్నందున మిక్కిలి అలజడి కలిగినప్పటికి శాంతి భంగము కాలేదు.

వారినిమోటారుమీద తీసుకవచ్చుసమయము న ప్రతిభవనమునుండి స్త్రీపురుషులు జయధ్వనులు చేయుచు పన్నీరు మరియు పుష్పవర్షములనుకురిపించిరి.

స్వాగతసమయమున శ్రీపండిత పోలా భద్రయ్యగారు, శ్రీపండిత కేరాల సూరయ్యగారు, శ్రీపండిత పూదత్త సుబ్బారావుగారు, శ్రీపండిత రుద్రదేవు గారు, శ్రీపండిత ద్రోణావెంకటనారాయణగారు మరియు శ్రీపండిత కొండా వెంకటేశ్వర్లుగారు మొదలగు బ్రాహ్మణ పురోహితులు స్వస్తిమంత్రముల చదివిరి.

శ్రీస్వామి గారు ఓంజండాను తమ పవిత్రహస్తములతో ఆకాశమున ఎగురవైచిరి, శ్రీపండిత బన్సీలాల్ గారు ధ్వజాభివందనభజన బహుమధురముగ ప్రజలతో చేయించిరి.

స్వామిగారునిందుబ్రహ్మచర్య వ్రతముచేకొనుచున్న ౩౫గురుయువకులకుఉపనయనసంస్కారము గావించిరి.

అరువపల్లి

ప్రాచీనశాసనములు

ఓ. వి.) ౨౩-౧౧-౪౦ వ

సూర్యాపేట తాలూకాలో చేరిన జాజిరెడ్డి గూడెమువద్దనుండు అరువపల్లి చారిత్రికస్థలము. పూర్వము పరగణాగ పరిగణింపబడేది. నేటికి నిపాడుపడినకట్టడములు పూర్వపుకౌన్నత్యమును చాటుచున్నది. పర్వతముపైన కొన్నిశిలాశాసనములున్నవిగాని వానినిగురించి యింతవరకెవరును శ్రద్ధతీసికొనలేదు.

శ్రీమాన్ బన్సీలాల్ వ్యాసు గారి మధురమైన భజనలతో ఉపన్యాసములు ప్రారంభమైనవి.

పూజ్యనీయులగు పండిత దత్తాత్రేయ ప్రసాదు గారు హిందిలోయిట్లుఉపన్యసించిరి. "ప్రపంచ కల్యాణమునకై ద్వేషభావముల యందుగాక ఒకరికొకరు మిత్రభావముతో మెలంగవలెను" ఇట్లు ప్రజలలో ప్రేమపెంపొందుటకు సుమారుఅర్ధగంటసమయమువరకు ఉపన్యసించిరి.

శ్రీమాన్ పండిత నరేంద్రజీగారు హిందీలో యిట్లుఉపన్యసించిరి, "సంస్కృతభాషమరఆర్యవర్ణములో కావలసినంత అభివృద్ధికి రాకుండుటకు కారణములురెండు (౧) సనాతనబ్రాహ్మణులు బ్రాహ్మణేతరులకుచదువుటనేర్పుటకాదనిప్రచారముచేసి నేర్పినవారికి శిక్షవిధించుట. (౨)ప్రభుత్వమువేద భాషనుబడు నీతిపుస్తకములను పాఠశాలలో చదివించుట" వీరిగంభీరోపన్యాసమునకై ఆతురతపడుచున్నయువకులకందరకు దేశసేవ మరియు ధర్మరక్షణలో వెనుదీయకుండునట్టుల ప్రోత్సాహముగలిగెను.

మహాత్మా గారుతమఉపన్యాసము సాధ్యవిషయమై మొదలుపెట్టిరి. మీరుఎన్నియో ఉదాహరణములచే [భారతముమండి] పూర్వులుఆర్యసమాజికధర్మమునే అనుసరించిరని రూఢిపరచిరి వీరిఉపన్యాసమువాక్యమునకే ఆర్యసమాజ మనిన దురభిప్రాయముగలవారలు మిగుల ఎక్కువవైదిక ధర్మాభిమానులుగామారుటకు కారణమైనది.

శ్రీపండిత భద్రదేవుగారు నల్లగొండ హైదరాబాదునుండి వచ్చిన నాయకులకు మరియు ఇతరతాలూకాలనుండివచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞత తెలిపిరి.

స్థానికసమాజమంత్రిగారగు శ్రీఅమరవాదివేంకటనర్సయ్యగారు స్వామిగారికి మరియుయితర నాయకులకు అభినందనములు తెలిపి సూర్యాపేట నుండి ౧౦౦రూపాయలు వైదిక్ ధర్మప్రచారమునకైదానముచేసెదమనిరి, మరియుసార్వదేశికసభనుండి దొరకచున్న ౧౦౦౦రూపాయలను బహుతొందరగాపంపిననో సమాజకార్యక్రమము మిగులఅభివృద్ధికి రాగలదని" నిజాంరాష్ట్రప్రతినిధిసభనాయకులను మరియు స్వామీజీని ప్రార్థించిరి

కలకత్తానుండి జపానీయుల నిర్గమనము

[illegible]

కలకత్తానుండి పోయినఆక్టోబరు నెలలో నాలుగుంది జపానీయులు స్త్రీలు తమదేశమునకు పోయినారు [illegible] దరగో [illegible] కారణమని చెప్పుచున్నారు

హిందూమహా సముద్రంలో జర్మను ఓడ చర్య

౧౦గోజూలై౧౦౦ హిందూమహాసముద్రంలో "పోర్టుఆఫ్ బ్రిస్బేన్" అను బ్రిటిషువాణిజ్యనౌక ఒకజర్మనునౌకచే ముంచబడినట్లు ఆస్ట్రేలియా నౌకాశాఖమంత్రి హ్యూస్ గారు నవంబరు ౨౪వతేదిన ప్రకటించినారు. ఆబ్రిటిషుఓడలోని వారొక ఆస్ట్రేలియాయుద్ధనావలో ఆస్ట్రేలియాలో సిడ్ని రేవునకుచేర్చబడినారు.

తలనొప్పి

నుదురు పైనను, కనులపైనను ఎప్పుడు రాదుగా నొప్పి, కణతలలోను తలప్రక్కపోట్లు పొడిచినట్లు, తల అంతయు పిచ్చియెత్తునట్లుబాధ- మున్నగునవి యుకొంచెము ఓరియంటల్ బాంను రాయుటవల్ల మాయమగును. అది పట్టించుటలోనే బాధతగ్గును. బాధ మనదిచల్లగా నుండును. వెంటనే బాధనుండి విముక్తిగల్గును.

ఎల్లప్పుడును ఓరియంటల్ బాంబుడ్డి నొకదానిని యింటిలోయుంచుచో ఎట్టి బాధలును లక్ష్యపెట్ట నక్కరలేదు. ఒకసారి వాడినచో ఎల్లప్పుడు దానినే వాడెదరుఅంతటా అమ్మబడును.

THIS SEAL IS INTACT

లీటిల్సు

ఓరియంటల్ బాం

Life Assurance is the only means whereby one can, by easy periodical payments, provide with certainty, an amount one considers sufficient to ensure FINANCIAL INDEPENDENCE for oneself in one's old age and/or for one's dependents.

Every Year thousands of discerning persons lay the Foundation Stone of ECONOMIC INDEPENDENCE for themselves in their old age and/or for their dependents after them by insuring their lives with

"The Oriental"

the strongest and most popular Indian Life Assurance Company.

DO NOT DELAY

Take out an "ORIENTAL" Policy Today.

Write for Particulars to:

D D Mehata Esq., Acting Branch Secretary Oriental Life Office, Maharashtra Girl's Education Society Buildings, Laxmi Road, POONA CITY	S. C. Varma Esq., M. A. Inspector 923, Gulbag Abid Road Hyderabad-Dn.

Other cash collecting arrangements in the Dominions:—

Secunderabad & Nanded—Imperial Bank of India.

Warangal, Aurangabad, Jalna-Central Bank of India, Ltd.,

"ORIENTAL"

Govt. Security Life Assurance Co., Ltd

Established :-1874 Head Office: Bombay.

Manager H EDWIN JONES, F., A., A. I. A

ప్రకటన

ఇందుమూలముగా సర్వజనులకు తెలియజేయుట ఏమనగా హైద్రాబాదులో మోజంజాహీమార్కెట్టుకు ఎదురుగాయున్న నెం. 3989 రు గల హార్డ్‌వేర్ పెయింటింగ్ కలర్సు దుకాణము మ్యాడం లక్ష్మయ్య అను నాపేర యుండెను. ఈదుకాణముయొక్క వ్యవహారములన్నియు, సికింద్రాబాదు ఘాన్సుండి వాస్తవ్యులైన జి. యస్. నారాయణ రావుగారు చేయుచుండిరి ది 29-11-40 తేదిన పైనుదహరింపబడిన నాదుకాణమును జి. యస్. నారాయణరావుగారికి సర్వహక్కులతో యిచ్చివేసినాను. గనుక యిదివరకు జరిగినవియు, యికముందు జరుగనున్నవియు లావాదేవీలు జి. యస్. నారాయణరావుగారి [illegible] యుండును. నా కేమియు యికముందు యీదుకాణముతో సంబంధముగాని, జిమ్మేదారిగాని యుండదు.

మీరాలంమండి హైద్రాబాదు 29-11-40 } ఇట్లు మ్యాడం లక్ష్మయ్య

ఈ శ్రేష్ఠమైన

నారికేళ కేశ

తైలము లో

మీ వెంట్రుకలకు

సౌందర్యము

చేకూర్చుడు

మా ఇతర కేశ సౌందర్యోపకరణములు ఏవి యన కొబ్బరినూనె షేంపూ, "జై" సాధకములు, ట్రిమ్ఫు అంక్ గ్లిసరిన్, బ్రిలియంటైన్, ప్రతిగొప్ప అంగడిలో ను దొరుకును. ఎల్లప్పుడు గోరుకుస్థలము

టాంకోసేల్సుడిపార్టుమెంటు

మస్లిన్ బిల్డింగ్ ఫత్తేమైదాన్

హైద్రాబాదు-దక్కన్.

A TATA PRODUCT

టాటావారి ఉత్పత్తి

ది టాటా ఆయిల్ మిల్స్ కం॥ లి॥

[illegible], బ్రూస్‌స్ట్రీట్, బొంబాయి

దయచేసి మీతలనూనె నమూనాలను ఉచితముగాపంపుడు తపాలాఖర్చునిమిత్తము ఒక అణాబిళ్లను ఇందులోసహా పంపియున్నాను.

పేరు ....

విలాసము.........

కావలెను

అద్దకము రంగులవిషయములోవ్యాపారము నడుపుటకు అనుభవముగల్గిన కాన్వాసర్లు కావలెను. దరఖాస్తులు యీ క్రిందివారికి పంపండి.

చందూలాల్ టి. పారెఖ్

కింగ్స్ వే, శికింద్రాబాదు

ప్రకటన

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

[illegible]

అద్భుత ఔషధము

మా డాక్టరుగారు యీదిగువ స్థలములలో ఆయా తేదులందు ఉందురు. వారిని, శిశువుల లివర్ & స్ప్లీనువ్యాధుల విషయములో, కలిసి సలహాను పొందవచ్చును.

స్థలము	తేది	విలాసము
సికింద్రాబాదు	9, 10, 11-12-40	[illegible]

ప్రత్యేక; కోరింతదగ్గుకు (Whooping Cough) [illegible]

నూతనముగ 1941 ఫిల్కో వచ్చినవి.

[illegible] రేడియోలు [illegible]

[illegible]

[illegible] 175/- [illegible]

[illegible] 725/- [illegible]

[illegible]

మోడల్ నెం. 7413

[illegible] నిజాంరాష్ట్రమునకు [illegible]

కె. వరదరాజ్

69 కింగ్స్‌వే - శికింద్రాబాద్

గోలకొండ గ్రంథాలయము

సిద్ధాంతశిఖామణి:

గ్రంథకర్త శ్రీ శివయోగి శివాచార్యుడు. శేఖలో నిముఘ్నైజాలో ౧౨౬ పుటలు. "శివసర్వ గ్రంథమాల" (కల్వా సజ్జలాల్ వీధి, సికిందరాబాదు దక్కను) వారివద్ద దొరుకును, వెల నాలుగణాలు అయణాల టపాలుఖర్చు. గ్రంథము పుస్తకవారికి బుక్ పోస్టుగా దొరుకగలదు.

ఈగ్రంథమునకు "కాశీవీరశైవ విద్వత్సంఘమువారు ప్రాచీనపీఠికలో నీగ్రంథముచాల ప్రాచీనమనియు, జగద్గురు రేణుకాచార్యులవారి యుపదేశమనియు, అందువలన శైవులకు చాల ముఖ్యమైనదనియు తెలిపినారు. ఈగ్రంథము ౨౧ పరిచ్ఛేదములుగ విభక్తమై అనుష్టుప్ఛందఃప్రధానమై, పరిచ్ఛేదాంతమున వృత్తభేదము లిగియున్నది. జగద్గురు రేణుకాచార్యుడు భూమియందు అగస్త్యునికి ఉపదేశించిన విశేషముగ శైవసిద్ధాంతముఖ్యవిషయములన్నియు ఈగ్రంథమందు విభీషణవరప్రసాదముచేసి, రేణుకాచార్యులవారు స్వగ్రామమగు కుల్యపాకమునకు చేరి అక్కడ సోమనాథలింగములో అంతర్ధానమగుట చెప్పబడినది. ఇందులో శైవమతమునందు భక్తిప్రతిపత్తిరూపమైన కర్మమార్గమున్ను, జ్ఞానరూపమైన శివాద్వైతమున్ను కూడ బోధింపబడియున్నవి.

అన్నిటికంటె గమనించదగిన విశేషమేమనగా జ్ఞానమార్గమును కర్మమార్గమునుకలిపి ఏవిధముగ శైవులు ఆచరణచేయవలెనో అదిమనోహరముగా వివరించబడినది.

వలపు

గ్రంథకర్త తాతాకృష్ణమూర్తి. ప్రకటనకర్తలు "నవ్యశ్యామ్ పోష్టుబాక్సు నెం ౨౫౧, మద్రాసు" వారివద్ద దొరుకును. వెల ఆరుఅణాలు.

ఇందు ౧౦ ప్రకరణాలున్నవి వలపు, పెండ్లి, సరసం, జెలసీ(ఈర్ష్య)యుక్తవయస్సు, వాలి, చక్కదనం, వ్యభిచారం, సిగ్గు, విరహం, ఆ నే ప్రకరణాలు కలవు. భాషవ్యావహారిక భాష. ఇంగ్లీషులో ఇట్టి గ్రంథాలు బండ్లకొలదిగా వ్రాసిపారవేసినారు. అంగుళాగ్రస్థానమువహించేది ఏల్లిసు అనువారు వ్రాసిన సెక్సాలజీసంపుటాలుఏడుగల గ్రంథరాజం ఈకాలంలో దానినుండియే అందరున్నూ దొంగిలించి వ్యాసాలు వ్రాస్తున్నారేమో? వెస్టర్ మార్క్ అనేఆయన "మ్యారేజి" అనేఉద్గ్రంథము రెండవస్థానంవహిస్తుంది, "సెక్సు" (లింగము) అంటేనే యువకులకు ఉత్తేజంకలుగుతుంది. దానినిగురించి ఏమి వ్రాసినను చదువుతారు.

ఈగ్రంథము సంగ్రహరూపముగానున్నది. ఎన్నో విషయాలు టూకీగా చెప్పివేసినారు. విపులముగా వ్రాయవలెనంటె ఇరువై అంతలగ్రంథమైనా చాలదు, ఈవిధమైనగ్రంథాలు తెనుగులో లేవు. ఇంకెన్నో అభిప్రాయాలు సంఘసంస్కారానికిగూడా పనికివచ్చేవికలవు. ౧౧౫ (?) తెలికైన హాస్యవర్ణనలుకలవు.

హిందూసంఘములోని లోపాలను ... గా అచ్చటచ్చట ఎత్తిపొడిచినారు ఇంతకు౦ చే నూటిగాకూడా పొడిచితే లోపంలేదు.

"చదువండయ్యా చదువండీ!" "చదివియితరులకు దెలుపండీ"

"వైదిక ధర్మ గ్రంథ మండలి"

"వెలసినదండోయి, వెలసిందీ!!! వై వెట్టిఖర్చులను విడనాడండీ, వేగమె సభ్యులుగా జేరండీ!,

ఆశయములు

అజ్ఞానంబును బోద్రోలంగా,	ఆంధ్రులనెల్లర మేలుకొలుపగా!
వేదధర్మముల వెదజల్లంగా,	హైదరాబాదు భాగ్యమనంగా! వై.
శారీరక, ఆత్మిక, సామాజిక,	దారుణమగు వ్యాధుల బోకార్పగ,
ఆర్యఋషుల గౌరవము నిలుపగ	ఆర్యజీవితాదర్శము దెలుపగ, వై.
దొంగగురువుల దోపిడిగాంద్రఁ,	భంగుముద్రా వెడి పరబ్రహ్మముల
బొంగుచు తిరిగెడి టక్కుటమారుల,	సంగతి సమగ్రముగ దెలుపంగా, వై.
ఆర్యసమాజపు గ్రంథములెల్లను	ఆంధ్రులు తమితో జదువుకొనంగను
ఆంధ్రభాషలో అనువదింపగా,	ఆహార్నిశంబులు కృషి సలుపంగా వై.
మున్నూటరువది పుటలలోపల,	యెన్నిగ్రంథములు కొగల్గునో యవి
యన్నియు తపాల ఖర్చుభరించుచు,	క్రన్ననసభ్యుల కందజేయగా, వై.
సాలుకు రూపాయి పావలవినుడీ,	సాధారణ సభ్యుల రుసుమండీ
సరకులార మీ దయజూపండీ,	సర్వజనుల యజ్ఞానము బాపగ, వై.

☞ ౩౬౦ పుటలకు, సంవత్సరచందా రు ౧-౪-౦ మాత్రమే.

వెలువడిన గ్రంథములు

౧.	వేదమే ఈశ్వరీయజ్ఞానము	వెల ౦-౩-౦	పోస్టుఖర్చు	౦-౧-౦
౨.	ఆర్యసమాజమనగ నేమి!	,, ౦-౬-౦	,,	౦-౧-౦
౩.	పంచమహాయజ్ఞవిధి	,, ౦-౩-౦	,,	౦-౧-౦
౪.	వైదికసంధ్యా రహస్యము	,, ౦-౩-౦	,,	౦-౧-౦

సూచన:— పై నాలుగు గ్రంథముల నొకేసారి కొనువారికి రెండురూపాయలు మనియార్డరు అంపిన తపాలాఖర్చు మేమే భరించి గ్రంథముల నంపెదము. పోస్టేజి ఖర్చు సహా తపాలబిళ్లలు పంపిన బుక్‌పోస్టుద్వారా పంపబడును మనియార్డరు పంపువారు తమ పూర్తి అడ్రసుగల లేఖను వ్రాయవలెను.

వలయువారు:— ఉత్రిప్రగడ వేంకటేశ్వరరావు
సహాయకార్యదర్శి
౫౧౧ దేవిడీమసాగు, సుల్తానుబజారు, హైదరాబాదు, దక్కన్

నూతన పకములబట్టలు కావలెనా? రండి!

... కైలాస వెంకయ్యగారి కంపెనీ
కింగ్సు వే, సికింద్రాబాదు.

ఫ్రెంచి ఇండోచైనాపై తాయిలాండు సేనలదాడి

ఇండోచైనానుండి మరికొన్ని జపాను కోర్కెలు

తాయిలాండు సేనలు నవంబరు ౨౮వ తేదిరాత్రి ఫ్రెంచి ఇండోచైనా సరిహద్దునదాటి, కాంబోడియాలో బత్తంబంగ అనుకోటికి ౨౦మైళ్ళ దూరమున పోరాటము ప్రారంభించినవి. ఇండోచైనాసేనలు వాటిని తరుమగొట్టినవి.

జపానువారు ఫ్రెంచి ఇండోచైనాలో పండే రబ్బరు అంతయు రాబోవుడిసెంబరునుండి తమకు మాత్రమే అమ్మవలెననియు, ఇండోచైనాలో ప్రకృతిసంపదను వినియోగించి లాభముతీసే వ్యాపారములో తమనుమాత్రమే సహాయముగా పిలువవలెననియు కోరుచున్నారట. ఇదివరలో సుంకముల పరిపాలనయంతయు తమచేతికి ఇయ్యవలెనని కోరియుండిరటగాని, ఆకోర్కె నిప్పుడు వదలుకొని, ఒకసైగాను సుంకముల పాలనమాత్రమే తమకివ్వవలెనని కోరుచున్నారట. జపానువారు హైఫాంగురేవువద్ద ఫ్రెంచిఅధికారులను కొండు అమెరికనుఓడలను అపియుంచవలసినదనికోరి వాటిపైని అపగా జపానువారు వాటిలో వరకు యుద్ధసామగ్రియని సాకుచెప్పి ఆక్రమించుకొనినారు.

జర్మనీపై బ్రిటిషుదాడులు

జర్మనీపైనను, జర్మనీఆక్రమించిన దేశాలపైనను బ్రిటిషువిమానాలు తిరిగిజర్మనుసైనికసన్నాహములలో ఉపయోగించే ప్రతిదానిపైనను బాంబులువేయుచునేయున్నవి. నవంబరు ౨౨వ తేది బోర్డియో జర్మనులవిమానాశ్రయములపై బాంబులువేయుటవల్ల చాలనష్టముకలిగెను. పెట్రోలు జమచేసిన కొట్లు, ఓడలరేవులు మరికొన్ని విమానాశ్రయములుకూడ బ్రిటిషుదాడులకు గురియయ్యెను. ఒక్కబ్రిటిషువిమానమే తిరిగిరాలేకపోయెను. ౨౩వ తేదిన బెర్లినుబీజ్జిా రైల్వేస్టేషనులు, కొన్ని యుద్ధసామగ్రి కార్ఖానాలు, జర్మనుల పెద్దతుపాకులమర్చినట్టిబోట్లు బ్రిటిషుబాంబుల దెబ్బలు తినవాటిలో కొన్ని బెర్లినుకుటుంబాలకు చాలనష్టమయ్యెను ౨౪వ తేదిరాత్రి హాంబర్గులో నౌకాశ్రయాలు, మరికొన్ని నౌకాశ్రయాలు బ్రిటిషుబాంబులచే దెబ్బలుతినెను ఈ రోజున ఒక బ్రిటిషువిమానము వాపసురాలేదు

చెవుడు

"చెముడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికి సంబంధిచిన మరియేజబ్బుయినగాని పోగొట్టునట్టి ఒకగొప్పఅద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండిఉన్న చెవుడైనను, నిశ్శబ్దముగా పోవును. చెవిటివారు సచ్ఛముగావిందురు చెవుడుకొంచమైనను, ఎక్కువగానున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని నరముల బలహీనతవలనగాని, గొంతునసవలనగాని ముక్కు మరియే ఇతర అవయవములవల్లగాని కలిగినచెవుడైనను అనుమానము లేకుండ మానును, చీముకారుటగూడ ఆగును, మరియు వినికిడిశక్తి శాశ్వతముగనుండును. ఈఔషధముచే వేనవేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు, ధర రు ౧ పోస్టేజి అ. 9.

ఏజంట్లు.—సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో-మ.ఘు.వ. నిజాం కెమిస్టులు. చార్‌కమాన్—హైదరాబాదు (దక్కన్).

A products of MAHAMBS REMEDIES LTD, P.O Box954, Bombay

హెచ్చరిక! మోసపోకుడు

నియమరహితులగు వ్యాపారస్తులచే అనేకచోటులలో సులోచనములు ప్రకటింపబడి నమ్మకములను చెడగొట్టబడుచున్నది అద్దములన్నియు ఒకేరకముగాయుండును. అట్లే మాత్రలు, దంతములుకూడ యుండును. అందువల్లనే మోసమెక్కుడ జరుగుచున్నవి. మీరు గమనింపతెరు.

నేత్రము అమూల్యములు, మీవైద్యుని, దంతవైద్యుని కుదుర్చుకొన్నట్లే నేత్ర వైద్యునిగూడ శాస్త్రపరిజ్ఞానముగలవాని సలహాపొందుడు. అట్లు సలహాపొందిన తరువాత అద్దములు కొనువిషయమున తగుజాగ్రత్తవహించవలయును. నేడు రేపు, అందరూ సులోచనముల నమ్మువారే! నూటికి 99 వంతులు. సక్రమముగా అమర్చబడని చట్రములు, కనుబొమలకు అద్దములానునట్లు చేయుటయో లేక దృష్టిభేదముకల్గునట్లు కంటికి దూరముగా నమర్చుటయే జరుగుచున్నది. ఇది యంతయు, నేత్రవైద్యులుతిరిగి అ అద్దములు చూడకుండుటచేతనే జరుగుచున్నది.

ప్రస్తుతకాలములో ప్రతివారు అందముకొరకు సుంద్రమైన యద్దములనే కొనెదరు కాని, తమ కంటికి శాస్త్రోక్తముగా సరిపోవు అద్దములను కొనరు.

వివిధములగు ముఖములకు, వివిధములగు అద్దములుకావలెను నాలుగురకముల ముఖములుగలవు.

పొడుగుముఖము (సాధారణముగా పొడుగువారికుండును) ...

వెడల్పుముఖము (పొట్టివారిముఖము) ... అద్దములు అమర్చవలెను.

సుంద్రమైనముఖమునకు ... అమర్చవలెను

... కనుబొమలుగలిగి ... అద్దములను, కనుబొమలకు తగులకుండగను, కనురెప్పల ... అమర్చవలెను. ... ముఖముగలవారికి చాలఅందముగ నుండును.

శరీరముయొక్క రంగునుబట్టి రంగులచట్రములు ఇవ్వవలయును బ్లాంక్, మోటల్లుశెల్లో, వైట్‌గోల్డు, గ్రీన్‌గోల్డు, ట్రాన్స్, రోల్డుగోల్డు, మొదలైనవి తగినట్లు యివ్వవలయును. వట్‌బ్రౌన్ రంగు గాయుండువారలకు షేల్‌రకము అందముగాయుండును. నవీనపద్ధతులలో శెల్లో మోటుఅయినది చిన్నముఖములకు అందమునివ్వదు నూటికి తొంబదిమంది అద్దములు ధరించువారు ముక్కుపై మచ్చయో, వాతయో, లేక వానలో కలిగియుండురు ఏదుగు కుండవలెను, పల్లముక్కువలెను, ఇలాగ్గుగలెను ముక్కులుండువారికి తగిన చట్రములు ఇవ్వనిచో ఈ బాధ తప్పదు

సులోచనములు శాస్త్రోక్తముగా అన్నివిషయములను పరిశోధించిన వైద్యుని సలహాపై అ ధారణచేయవలయునేగాని, మా యుక్తపరిశోధనము చేయుగూడదు.

సలహా నేత్రవైద్యులు డా॥ కె. పి. సోషట్.
యల్. ఆర్. సి. ఎస్. ఇ. సి.
యస్. యల్ యం. (ఎడం)

హార్డి అండు కో
సులోచన వ్యాపారులు-లండన్,
124 జేమ్సుస్ట్రీట్-సికింద్రాబాదు

Khan & Sons.

నౌకావిఘాతములు

నవంబరు ౨౪ వతేదిన "టెంపిల్ ఇన్" అను బ్రిటిషు స్టీమరును ఒకజలాంతర్గామి దెబ్బకొట్టినది. నవంబరు ౨౩ వతేదిన టార్పిడోకుగురియైన "ఆస్తాన్" అనుస్వీడిషుస్టీమరు తల్పిబ్బుపడుచున్నది. నవంబరు ౨౪ వతేదిన రెండుబ్రిటిషుపడవలు సముద్రములో శత్రువులచేముంచబడినవి. వెస్టుఇండీస్‌వద్ద ఒకబ్రిటిషుస్టీమరుపై ౨౪వ తేదిన జర్మనునౌకలోనుండి గుండ్లుప్రేల్చబడినవి. ఐర్లండుపడమట ౨౦౦ మైళ్ళదూరంలో ఒకబ్రిటిషుస్టీమరు ఇదేరోజు అనుమానాస్పదమైన ఓడనుచూచెను. ఐర్లండుసముద్రములో నవంబరు ౨౩ వ తేదిన రెండుబ్రిటిషుఓడలు, ఒకస్వీడిషుఓడ శత్రునౌకలచే టార్పిడో చేయబడినవి ఇదివరలో ఫ్రెంచివారిదైన తర్వాత ఇటీవల బ్రిటిషు కంపెనీచే కొనబడిన ఒకఓడ నవంబరు ౨౫వ తేది ఉదయము ప్రేలుడువల్ల హైఫాంగురేవువద్ద మునిగిపోయెను.

విమానాల రాత్రిదాడుల నిరోధము

ఉపాయమింకాకనుపడలేదు

రాత్రిపూట విమానాలు దాడులనుచేయకుండచేయుటకు ఉపాయాలనుగూర్చి యుద్ధంలోదిగియున్న అన్ని దేశాలలోని సైన్టిస్టులు ఆలోచిస్తున్నారుగాని, ఇంతవరకు ఉపాయముకనుపడలేదని-లండనులో ఏర్‌మార్షల్ సర్ ఫిలిఫ్ జాబర్టుగారు ఉపన్యసించుచు చెప్పిరి.

వివేకవర్ధనీహైస్కూలు

ఆంధ్రవాఙ్మయాభివర్ధనీసభ

హైదరాబాదు ౨౪ నాంపల్లి హైస్కూలులో సహోపాధ్యాయులుగానున్న శ్రీ కె. చాంద్రశేఖరం ఎం.ఏ-గారి యాధిపత్యమున వైసభసమావేశము జరిగినది. విద్వాన్ శ్రీ నూకలసత్యనారాయణశాస్త్రిగారి ఈశ్వరప్రార్థనానంతరము శ్రీ కే.ఎల్. రామకృష్ణశర్మ బి.ఏ బిఇడి. గారధ్యక్షుల కెన్నుకొనిరి. ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఎస్.ఎల్. జోషి బి.ఏ ఎల్.ఎల్ బి గారు బలపరచిరి. "సంయుక్తవిద్యావిధానము"ను విషయమునుగూర్చి అనుకూలముగను ప్రతికూలముగను ఎస్.నూర్ మహమ్మద్, హనుమంతరావు, రామచంద్రరావు, కామేశ్వరరావు మొదలగు యువవిద్యార్థులు ప్రసంగించిరి. శ్రీ రామకృష్ణశర్మగారును అవిషయమునుగురించి గంభీరముగ నుపన్యసించిరి. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసములో విద్యార్థులతోపాటు బోధకులు నుత్సాహవహించుట ఆనందమునిచ్చుచున్నదనియుచెప్పిరి.

న్యూఏరా - దినపత్రిక

(స్వ.వి.) హైదరాబాదు(దక్కన్), ౨౫

న్యూఏరా అను ఇంగ్లీషు వారపత్రికను అబ్దుల్లాసాహెబు బీ ఏ గారు నడుపుచున్నారు. వారు ౧౫ దినాలక్రిందట తాను ఆదేపేరుతో ఒకదినపత్రికనుకూడా వెలువరించుతానని విజ్ఞప్తిని పెట్టుకొన్నారు, వారికి వెంటనే సెలవు దొరకింది. అంతేకాక వారు తమ పత్రికకు సహాయంచేయవలసిందని కోరినారట. పయాంపత్రికకు ౫౦౦ లు ఏటేట ప్రభుత్వంవా రిచ్చుచున్నారనిన్నీ తనకున్నూ అదేమొత్తం ఇయ్యవలెననిన్నీ వారుకోరినారనిన్నీ ఆప్లీయియ్యగలరనిన్నీ పవంతి బయలుదేరింది ఇదెంతసత్యమో చెప్పజాలము. దక్కన్ క్రానికల్ అను పత్రికనున్నూ దినపత్రికగా తీసేదానికి టీ.రామానుజాచారి బి.ఎ.బి.ఎల్ గారికి సెలవియ్యనున్నారని కొందరు, ఇచ్చినారని కొందరు అంటున్నారు. ఏది నిజమో చెప్పజాలను

"న్యూఏరా"పత్రిక దినపత్రికగా డిసంబరు ౧న తేదీనుండివడిసే కొందరలో సంపాదకులవారుండినారు. కాని ఏర్పాట్లు అంత సులభంగాకాలేదు. పైగా వారు దాన్ని ప్రాతఃకాలపత్రికగా చేయనున్నారు అట్లుచేసిన రాత్రిపూట తంతీవచ్చే ఏర్పాట్లు హైదరాబాదులో లేవు. అందుకై ప్రయత్నాలు చేయుచున్నారని వినుచున్నాము. ఈన్యూఏరావారు రాయిటర్, అసోసియేటెడ్ ప్రెసు తంతీలు ప్రభుత్వంవారే ఖర్చు భరించి ఉచితంగా సప్లయి చేయగూడదురు. జనవరి ౧వతేదీనుండి యీపత్రిక వెలువడునని అనుకొనబడుచున్నది

నాట్యకళ

అడివి బాపిరాజుగారియుపన్యాసము

హైదరాబాదు నవంబరు ౨౭

౨౬ నవంబరునాడు ఆంధ్రయువజనసంఘమువారు శ్రీబిరుదు కేశవయ్య బి.ఏ-గారిఅధిపత్యంలో రెడ్డిహాస్టలులో శ్రీయుత అడవిబాపిరాజుగారి ఉపన్యాసంఏర్పాటుచేసిరి. పత్రికలలో వారిఉపన్యాసంవార్త ఇయ్యలేదు. బహుశా తొందరగా ఏర్పాటైనది. కొంతమందికే తెలుపబడెను. కాని హాలంతయు సభ్యులచేనిండిపోయెను.

అడవిబాపిరాజుగారు ౨ గంటలకాలం ఏకధాటిగ ఉపన్యసించిరి. ఒకరున్నూ కదలలేదు మాటమాటకి సభంతయు నవ్వులతో ప్రతిధ్వనించుచుండెను. కారణమేమన బాపిరాజుగారు హాస్యరసప్రధానులు పైగా అభినయపారంగతులు. నాట్యవేత్తలు నాట్యలక్షణముచాలావరకు జనులకు సులభముగా గ్రహించే వీలుగలుగునట్లుగా వారుపన్యసించిరి. అందలిముఖ్యవిషయాలివి:

మనదేశంలో అతిప్రాచీనకాలమున భరతముని నాట్యశాస్త్రమువ్రాసెను. అదిగాక ఇంకను యితరులను కొన్ని నాట్యశాస్త్రాలు వ్రాసిరి. ఈశ్వరుడు నటరాజుగా పూజింపబడుచున్నాడు. మన నాట్యశాస్త్రం కొంతవారిలో ఖచితంమున వారివృత్తినిబట్టి నాట్యకళకుకూడా అపకీర్తివచ్చెను. పాశ్చాత్యవ్యామోహములో మనవారికి మనప్రాతిముచ్చట్లన్నియు పోటయ్యెను. ఉదయశంకరుడు, మేనక. పాశ్చాత్యంలో నాట్యాలుచేసి మెప్పులుపొందినతర్వాత మనవారు కూడా కండ్లు తెరచినారు. కధకళిబయటికివచ్చింది. ఉత్తరదేశంలో కధక్ నాట్యం బయటపడింది. ఆస్సాంలోని మణిపూరులోను యీవిద్యఉన్నది, ఆంధ్రకర్ణాటకములో కూచిపూడివారి నాట్యంచాలాప్రసిద్ధం. మనఆంధ్రులీకళను చేటికిని పోనియ్యకుండా నిలిపినారు.భరతుడువిర్పాటుచేసిన అంగికరణాదులకంటె ఎక్కువగా మన తెనుగువారేర్పాటుచేసినారు నాట్యవృత్తులు ప్రధానమైనవినాలుగు. భారతి, సాత్వతి, కైశికి, ఆరభటి. సాత్వతిఅనునవి

మన తెనుగుదేశంలో మాచిన్నతనంలో నాటకములలోని పాత్రధారులు తమకు తమాషాగా అభినయంచేసేవారు. అదేచాలా గొప్పఅనుకొనేవారం. ఇప్పుడది మారిపోయింది. ఉత్తమునటుడు శోకరసం అభినయించితే వానికి స్వాభావికంగా కంటికి నీరువచ్చును.కాని యీకాలంలో టాకీలలో గ్లిసరిన్ కంటికిపూసి కన్నీరుకాల్వలుగా పారేటట్లుచేస్తారు. లలితకళలు నేర్చుకొనువారు కేవలం చిత్రలేఖనమేకాకుండా సంగీతం, నాట్యం. కవిత్వం నేర్చుకోవలెను. భరతుడువ్రాసిన నియమాలలో నాట్యమాడువారు ౧౭- ఏండ్లువిద్యనభ్యసించవలెననిన్ని వారు అపరవయస్సులో నాట్యమాడరాదనిన్ని వారికి అందము, చందము, కంఠము విద్యసాహిత్యము సంగీతము, శిష్టత అన్ని అలవడివుండవలెననిన్ని విధ్ధయించినారు. దీనిని బట్టిచూచితే రోజువరబట్టితేవాడు అడ్డాదిడ్డిగా ఎగిరేదినాట్యము కాదని స్పష్టమగును. మరిఅ మనప్రాచీనకళల నుద్ధరించవలెను. మన తోలుబొమ్మలు తంజావూరుకళలు మొదలైనవికావు- మూర్తి జోరమాకు వాటిలో గొప్పతనమున్నదని చూపినతర్వాత మాఅంటివారికి కొంతమందికిదానిపై ఆసక్తికలిగెను"

సభకు శ్రీరాయప్రోలు సుబ్బారావు గారు. బూర్గుల రామకృష్ణారావుగారు, మా. హనుమంతరావు గారు. యజ్ఞ-కే-రావు గారు. ప్రొఫెసర్లు సీతారామయ్య, ఇ-సీతారామరావుగార్లు డాక్టర్ రమణయ్యగారు డాక్టర్ శంకరశాస్త్రిగారు మున్నగుప్రముఖులు చాలామందివచ్చియుండిరి, స్త్రీలును కొందరువిచ్చేసియుండిరి-

పద్మశాలి ..యువజన సంఘసభ

హైదరాబాదు (గోల్కొండ) ...
౨౨ ౧౯-౧౧-౪౦ ...
అనుగంటలకు ... శ్రీనివాస ... విద్యార్థి ... ఫ్యాక్టరీలో పద్మశాలియువజనసంఘమువారిచే సభసమావేశము గావించిరి. హైదరాబాదు, సికింద్రాబాదు ప్రాంతములనుండి యువకులు తదితర నాయకులుకూడ పాల్గొనిరి. పద్మశాలిసంఘనాయకులగు శ్రీ మాల-మాడిరామన్న గారు కరతాళధ్వనులచే సభఅధ్యక్షతవహించిరి, ఉపన్యాసకులలో ముఖ్యులు శ్రీ మామిడి ఆంజయ్యగారు సంఘోద్ధరణకు ముఖ్యముగా బాల్యవివాహములు రూపుమాపవలయునని నవంతులో సగు వరకట్నములు చీదలకు కంటకప్రాయముగ మున్నవి యిటువంటి పెశాచిక కృత్యములను యువకులెల్లరు రూపుమాపవలయుననిరి. తదుపరి శ్రీ కవ్వా- నరసయ్యగారు సంఘము బొంబ్రపడవలయుననిన్ని మద్యపానదురభ్యాసములు వెంటనే లగుటకు శ్రీకృష్ణ సలువవలయును మద్యపాననిరోధకసంఘము వారు గావించుచున్న ప్రచారమును ప్రశంసించుచు పైసంఘము వారికి మనజాతీయులతోడ్పడి మనవారలున్నప్రదేశములకు పైసంఘమువారిని ప్రబోధము చేయుటకు తోడ్పడవలయునని..డిరి ఇతరులనేకులు చాలామందిఉపన్యసించిరి

తరువాత అధ్యక్షులు తమ గంభీరోపన్యాసము సభాసదులమనంబులను ద్రవింప జేయుచుండెను వారుప్రథమస్య గనుకరచు మున్నవి జ్ఞానగాంభీర్యము చాలప్రశంసనీయముమైనవి పూర్వముమనసంఘము యెంతవున్నతదశయందుండెను. ఆకాలమున భాగవతోత్తరులు నీజాతీయులకెంత గౌరవమర్యాదలతో జూచుచుండిరి మనవారలకు లక్ష్మీసరస్వతులు, తులతూగుచుండెను కాని కాలక్రమేణ పశ్చిమదేశీయులు భరతఖండమునకు వాణిజ్యమునకువిచ్చేసి మిల్లులనునిర్మించి వాటిచేసిద్ధముగుబట్టలు ప్రపంచము తన్యాపిరిపజేసిరి అందువల్లమనజాతీయులకు గొప్పనష్టము చేకూరేనుఅనిచెప్పిరి

పటియాలా జాగీర్ల జప్తి

సొంత జాగీరు కూడా జప్తి

పూర్వకాలంలో సేవలో సేవ చేయుటకై పాతికగ్రామముల పాటు గాలవలె పటియాలాపూర్వమహారాజులు పాపంగులకు కొన్ని జాగీరుల నిచ్చియుండిరి.వాటిసంవత్సరాదాయము ..లక్ష.. ఉండినాయి.. అట్టిజాగీర్లను ఇప్పటి పటియాలా మహారాజుగారు యొక్కసే జప్తి చేసినారు ..దికి కారణమ్మిట్లు మాసించినారు సంస్థానములో ఇకముందు జాగీర్లని దక్షిణ జెట్టవలని యున్నది- మరియు రైతుల క్షేమముకూడా ఇందులోనే యున్నది- మహారాజాగారి సొంతసేరీ (సర్ఫఖాసుడంటిది) కలదు- అట్టిజాగీరునకూడా జప్తుచేసి సంస్థాన దీవానిలో కలిపివేసినారు- మహారాజాగారి సొంతఖర్చు (సర్ఫఖాస్) విశేషంగా ఉంటూవుండేది. దాన్ని కూడా తగ్గించివేసినారు-

౧౦౦౦ సౌనుల దానం

హైదరాబాదు (దక్కన్) ౩౦-౧౧
హైద్రాబాదు యుద్ధసహాయనిధినుండి గ్రీసు దేశానికి ౧౦౦౦పౌనుల దానం చేయబడింది.

విద్యార్థి సభ

హైదరాబాదు దేవిడీబాగులో ఈగిన..-౨౯నవంబరునాడు హిందూ విద్యార్థుల విద్యాసంబంధముల సమస్యలనుగురించి ఆలోచించుటకై అంతూ రామచంద్రరావుగారి అధ్యక్షతలో సమావేశముగుమిన్నారు.

వరంగల్ స్త్రీల సమితి

వరంగల్లో స్త్రీల "క్లబ్బు" పెట్టినారు- దానిని శ్రీ బీరారు యువరాణిగారు దర్శించిరి- అచ్చటినవాబుల దేశముఖుల జనానాలు వెంచేసియుండెను- వారితో శ్రీ యువరాణిగారు మాట్లాడి యుపదేశించిరి-

కోళ్ల ప్రదర్శనం

ఎప్పటివలెనే హైద్రాబాదు బాగెఆమ్మాలో ౧౭, ౧౮ ౧౯ జనవరి ౧౯౪౧ తేదిలలో పండ్లు, కోళ్లు ప్రదర్శింపబడును. ఉత్తమమైనపోటికి బహుమానా లియ్యబడును.

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రింది విషయము లనుగూర్చి మాకుచేరియున్న వ్రాతలను ప్రకటించజాలనందుకు విచారపడుచున్నాము

౧ సంగారెడ్డి బసవేశ్వరాలయస్థితి (వ్రాసినవారి సంతకము, విలాసములేవు)

౨ ఖమ్మంమెట్టు నిజాంసియా పాఠశాలలో నిర్..మ (వ్రాసినవారితో పరిచయముమాకులేదు వారిపేరు విలాసముపూర్తిగా తెలిపినతర్వాతవారిని సేరుగాఅడిగి తెలిసికొనవలసియుండును)

౩ ఆంధ్రవాఙ్మయ నీవాసమితి సహాయకార్యదర్శులగు శ్రీయుత వెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రిగారికి బహిరంగలేఖ (ఈవిషయంలో చర్చోపచర్చలవల్ల లోకానికిప్రయోజనంలేదు)

౪ అమ్మనబోలుజాగీరు కూల్లిలేకుండా కుప్పలుకొట్టించే క్రొత్తరకపు ప్రభుత్వము (వ్రాసినవారి సంతకము విలాసము లేదు)

౫ సుల్తానాబాదు పరిస్థితులు (విలాసంయేమీ లేదు)

౬ శ్రీ వెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రి గారికి ఇంద్రకంటి ... గారి బహిరంగలేఖ.

౭ ... ప్రశ్నోత్తరము.

౮ ... కొత్తపల్లిలో ...

౯ ... (...) ... గారి ... (వ్రాసినవారి పేరుతో వేయుటకు ...)

ఐస్లెండు ద్వీపములో పెద్దల భూకంపము

... పెద్ద భూకంపము ... జరిగెను ... ౧౫౦కోట్ల ... భూకంపము ... ధనవాలకు ...

భాగ్యవంతులు గండు

నిజాంరాష్ట్రమున ప్రకటింపబడు ఏకైక వ్యవసాయసంచిక

హైదరాబాదు ఫార్మర్

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూభాషలలో కలిసి ప్రకటింపబడును

దీనికి చందాదారులై

వ్యవసాయాభివృద్ధికి, పైరులకుకల్గు చీడలు, పురుగుల బాధలనుండి రక్షించుకొనుమార్గముల తెలుసుకొనుడు. ఎక్కువధనమును సంపాదించుటకు ఎట్టివ్యవసాయపద్ధతుల నవలంబింపవలెనో, ఎట్టివిత్తనము లుపయోగించవలెయునో తెలుసుకొనుడు.

హైదరాబాదు ఫార్మరు

తమకు యీవిషయముల నన్నింటిని విశదపరుచగలదు

యీవిషయ పరిజ్ఞానము తమకు ఐశ్వర్యముచేకూర్చును

సంవత్సరము చందా హాలీరు 3/- మాత్రమే. వి.పి. చార్జిలువేరు. ఎసోసియేషన సభ్యులకు యీ సంచిక ఉచితము, సభ్యత్వచందా సంవత్సరమునకు రు 5/- మాత్రమే

యీరోజే యీక్రింది విలాసమునకు వ్రాయుడు:-

గౌరవకార్యదర్శి,

హైదరాబాదు ఫార్మింగ్ ఎసోసియేషన్

మం.మం. నిజాంప్రభుత్వ వ్యవసాయశాఖ, సైఫాబాద్ గూడ, హైదరాబాదు-దక్కన్.

అందరూ ఈరోజునుండే పుచ్చుకొనుట ప్రారంభించండి.

ట్రేడ్ మార్కు

జాండు

ద్రాక్షాసవ

దేహమునకు మెదడునకు

ఉత్సాహమును గలిగించు

రుచ్యమైన ఔషధము.

జాండు ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్-బొంబాయి

నిజాం ఏజంట్లు:

శివసరుు, సి. కె. షా-కెలీ అండుకో-సికింద్రాబాదు.

బుద్ధిమంతులగు తల్లులు యెల్లప్పుడు తమ పిల్లల శరీరారోగ్యము కోరుదురు

★

పిల్లలు సాధారణముగా అజీర్ణవ్యాధిచే గురియగుచుండెదరు. కాన ప్రతిని సమయమందును వారిల జీర్ణకోశమును సరియగు స్థితి నుందుంచవలెను.

ఇన్ఫాంటోన్ శ్రేష్ఠమగు రసాయనపద్ధతులమీద సిద్ధముచేయబడిన నమ్మకమైన ద్రావకము. దీనినివాడుటచే పిల్లలజీర్ణకోశమును మరియు ఆరోగ్యము చాలమందిగాయుంచును

ఇన్ఫాంటోన్ను జ్ఞాపకముంచుకొనుడు

ప్రతి స్థలమందును దొరకును. సీసా 1కి ధర 15 అణాలు.

లస్టర్ దంతమంజన

ఇది ప్రతివారికి అందుబాటులోనున్న గొప్ప దంతధావన మంజనము దీని యుపయోగమువల్ల పండ్లవెంట నెత్తురుకారుట, చిగుళ్లువాచుట, నోటిదుర్గంధము ఆశ్చర్యకరముగా నిల్చిపోవును. దంతములలోనే గుణము విశిష్టమగును ... ... పరిపమానము.

... 1కి 0-1-0

అన్ని దుకాణములందున దొరకును

మేనే-ది లస్టర్ మాన్యుఫ్యాక్చరింగుకంపెనీ.

చిన్నపేట, బెంగుళూరుసిటీ. (మైసూరు దేశం)

ఏజంట్లు-పి. వెంకటస్వామి అండ్ సన్సు,

ఇంపీరియల్ పోస్టాఫీసుయెదుట, హైద్రాబాదు-దక్కన్

లక్ష్మీస్టోర్సు. సికింద్రాబాదు రైల్వేస్టేషన్ ఎదుట, సికింద్రాబాదు.

SAHARA
TRADE MARK
CHEAP
SAHARA
CHEAP
ప్రచురణాంకం 10

పిఠాపురము

మహాదానము

షోడశమహాదానములలో సరస్వతీ దానము ఒకటి ఇందుకు స్త్రీ సంబంధపు ఒక వ్రతమునాశిందు "ఏది యును పరిగ్రహింపము" అనెడి వ్రతపరిగ్రహీతలుగూడ భూ, కన్యా, సరస్వతీ దానములను ప్రతిగ్రహించుటకు శెలవీయుట, షైవూళు దానము అను దాతను, ప్రతిగ్రహీతను గూడ తర్పింపజేయునని పెద్దలందురు. ప్రస్తుత పరిస్థితులననుసరించి గ్రంథాలయములకు సరస్వతీదాన మొసగినయెడల పెక్కుండ్రు దాతలకు దానమిచ్చినట్లగును. ఇట్టిమహాఫలము శ్రీ రాజా గంగరాజు వయ్యారావు బహద్దరు జమీందారిణీ (కోలంక. వీరవరము)వారికి లభించినది.

శ్రీరాణీవారు పిఠాపురమునందలి ప్రసిద్ధికెక్కిన శ్రీసూర్యరాయవిద్యానంద గ్రంథాలయమునకు ౧౦౦౧ సంస్కృతాంధ్రాంగ్ల గ్రంథములను నానావిధములగువానిని ఒసగి మహాఫలము నంది యున్నారు. గ్రంథాలయమునందిదివరకే ౧౦వేలకు మించిన బహువిధగ్రంథములు కలవు. అందిపుడు శ్రీరాణీవారొసగిన గ్రంథములలో చాలవరకు నవీనములైయున్నవి. కొన్ని అలభ్యములైనగ్రంథములుకూడ కలవు.

మహాకవి సాంవత్సరిక దినము

సుప్రసిద్ధ శతావధానులగు వోలేటివేంకటరామశాస్త్రిగారి స్మారకచిహ్నముగా శ్రీసూర్యరాయ విద్యానందగ్రంథాలయమున ౨౧-౧౧-౪౦ తేదీని సాహిత్యవిశారద బ్రహ్మశ్రీ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారి అధ్యక్షతక్రింద సభజరిగినది. సభలో పెక్కుండ్రుపండితులు, కవులు, వేంకటరామశాస్త్రిగారిని గురించి ఉపన్యసించిరి.

పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి.

ది ౨౩-౧౧-౪౦

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ

నవంబరు ౧౭ వతేదీన ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ గుడివాడలో సమావేశమై నిజాంరాష్ట్రములో హిందువుల కష్టములను తెల్పుచు, తాము తెల్పినప్రకారము హిందువులహక్కులను రక్షించు ఏర్పాట్లు చేయవలెనని బ్రిటిష్‌ప్రభుత్వమును కోరుతీర్మానములను ఆమోదించెను. ఇతరరాష్ట్రములలో హిందూమహాసభలవారును హిందూలీగులవారలును ఇట్టితీర్మానములనే ఆమోదించవలెనని సభవారుకోరిరి. పంచాంగికేశవరావుగారు అధ్యక్షతవహించిరి. కుటూరువారైనట్టి బాలయ్యగారు లీగుకు సాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

హిందూదేవాలయములలో హిందువులు హిందూసభలను, ముస్లింలీగులు మసీదులలో జరిపినట్లే జరుపవలెనని ఒకతీర్మానముచేయబడెను.

హైదరాబాదు సంస్థానములో ముస్లింమతవిధానమును సభవారుఆక్షేపించి, ఆవిషయమునువిచారించి సామాన్యంగా హిందూజనులయొక్కయు కష్టములను తొలగించుటకై బ్రిటిష్‌ప్రభుత్వమువారిని కోరుతీర్మానముచేసిరి ముఖ్యంగా హిందూబాలురకు ఉర్దూలోబోధచేయుట, అన్నిసంస్థానపాఠశాలలలోను తెలుగును లేకుండజేయుట ఆంధ్రహిందువులను బాధేహుకూమతులోగాని పెద్దసివిలుసర్వీసు ఉద్యోగాలలోగాని లేకుండచేయుట యీకష్టములు ప్రత్యేకముగా పేర్కొనబడినవి.

హైదరాబాదుసంస్థానమునుండి బ్రిటిష్‌సేనను తొలగింపరాదనియు, ఆసంస్థానమందు ౧౦౦కి ౯౦ మందివంతువున్నహిందువులకు పూర్తిగా ప్రజాస్వామిక హక్కు లనీయకముందు అక్కడమందుసామగ్రిచేయు కార్ఖానాలను పెట్టనీయరాదనియు బ్రిటిష్‌ప్రభుత్వమును ప్రార్థించుతీర్మానమొకటి చేయబడెను మద్రాసు-నిజాం రాష్ట్రములలో ఆంధ్రజిల్లాలను వాటికిసక్రమహక్కుదారులైన సర్కారులు దత్తమండలముల ఆంధ్రజనమునకు యుద్ధానంతరము వాపసుచేయవలెనని బ్రిటిష్‌ప్రభుత్వమును ప్రార్థించుతీర్మానమొకటిచేయబడెను.

బ్రిటను అమెరికానుండి అప్పుకోరుట

ఇపుడు అమెరికాకు బ్రిటిషురాయబారియగు లోధియన్ గారు అమెరికాకు తిరిగివచ్చినతర్వాత బ్రిటనుకు అవసరములైనవస్తువులను అమెరికా అప్పుగా యివ్వవలెననుప్రచారము అమెరికాలో చేయబడుచున్నది. బ్రిటను ఇంతవరకు యుద్ధసామగ్రిని, ఇతర అవసర వస్తువులను అమెరికాకు బంగారునాణ్యములిచ్చి కొనుచుండెను. ఇపుడు బ్రిటిషువారికి అందుబాటులో నున్నట్టి బంగారమంతయు కొనుట అయిపోవచ్చినది. అందువల్ల అప్పుగాయిస్తేనేగాని కొనలేమని అమెరికాను బ్రిటను లోథియన్ గారిద్వారా కోరుచున్నది. అందువల్ల అమెరికాలో శాసనసభయగు కాంగ్రెసులో ముఖ్యసభ్యులును, రూజ్వెల్టుగారును. ఇతర ప్రభుత్వసభ్యులును ఆకోరిక విషయ మాలోచించుచున్నట్లు తెలిసినది. కాని బార్క్లీ అనే శాసనసభ్యుడు నవంబరు ౨౫వ తేదీన రూజ్వెల్టుగారితో సంభాషించి ఇపుడు జరుగబొయ్యే కాంగ్రెసు సమావేశంలో ఆవిషయ మెత్తుకొనమని చెప్పినారు.

బ్రిటను పోయినయుద్ధంలో అమెరికానుండి తీసికొన్న అప్పు నింకా తీర్చివేయలేదు. అట్లు తీర్చనిదేశాలకు అప్పుగా సరకులిచ్చుట తగదని విధించు "జాన్సన్ అక్టు"అను శాసనాన్ని అమెరికా చేసియున్నది. ఇపుడు బ్రిటనుకు అప్పుయివ్వవలసినచో ఆశాసనం రద్దుచేయవలసియున్నది. (౧) బ్రిటనుకు అమెరికానుండి వ్యాపారప్రడవలు కావలసియున్నది. ఇదివరదరనిచో బ్రిటనుకు సరకులనుచేర్చుటకు అమెరికానౌకలే రావలెను, ఇందుకు అంటకంగా ఉండే "న్యూట్రాలిటీఅక్టు"ను రద్దుచేయవలెను, బ్రిటనుకు యిది ఒక అవసరము. (౨) అమెరికావారి యుద్ధనౌకా, విమానదళములు పశ్చిమార్ధగోళమందంతటను, పూర్వార్ధగోళములో కొన్నిచోట్లను పహరాకాయవలయును, ఇది రెండవ అవసరం. (౩) అప్పు యివ్వవలెను.

రూజ్వెల్టుగారు నవంబరు ౨౨వతేదీన పత్రికల ప్రతినిధులతో ముచ్చటించుచు బ్రిటనుకు అమెరికా ఇచ్చుచున్న సహాయము ఇపుడు అత్యధిక స్థితికి చేరియున్నదనినారు. ఇపుడు బ్రిటిషు ఓడలలో అమెరికావారి "నేవల్ అబ్జర్వర్లు" ఉన్నారట.

న్యూయార్కులో ఒకకంపెనీవారి రాసామాను ఓడలను బ్రిటిషువారికి అమ్ముటకు అమెరికా సంయుక్తరాష్ట్రాల "మ్యారిటైముకమిషను"వారి అనుమతి కోరబడినది. అదిలభించినవెంటనే అవి అమ్మబడును.

మార్టినిక్ దీవికి అమెరికా ఓడ

ఫ్రెంచివారిదగు మార్టినిక్ దీవియొక్క అధికారులతో ఇటీవలనే అమెరికా సంయుక్తరాష్ట్రములవారికొక ఒడంబడికకుదిరినది-దానిఫలితంగా ఆహారము, ఇతరసామగ్రి గొనిపోవుచున్న అమెరికాఓడ ఆదీవికి పోవుచున్నది.

సింధురాష్ట్ర నూతన మంత్రివర్గము

ఇపుడు సింధురాష్ట్రమునకు ప్రధానమంత్రిగానుంటున్న బండే అలీఖాన్ గారు రాబోవు ఫిబ్రవరి మాసములో రాజీనామా నీయగలరు. వారిస్థానమందు పర్ గులాంహుసేన్ హిదయాతుల్లాగారుప్రధానికాగలరు. ఖాన్ బహద్దర్ అల్లాబక్షుగారుఆర్థికశాఖ, లా, అర్థరులశాఖలకు మంత్రిగానుండగలరు.

నవంబరు ౨౫వతేదీన కాంగ్రెసుఅధ్యక్షులగు మౌలానాఅబుల్ కలాంగారు కరాచీలో పత్రికలప్రతినిధులతో ముచ్చటించుచు, సింధురాష్ట్రంలో కాంగ్రెసు వాగలుతమవిధిని నెరవేర్చలేకపోయినందుకు సంపూర్ణముగ ఆపత్యమనిరి, "నేను చెప్పియుండిన కేసునను, సింధురాష్ట్రంలో ప్రస్తుతపరిస్థితులకు అన్ని బాజకీయపక్షములును బాధ్యములేయావియు, అందులో కాంగ్రెసు పెద్దరాజకీయపక్షముగుటచే, సింధురాష్ట్రమందు లాఅర్డరులను (శాంతిని) స్థాపించు విషయమున తనకు బాధ్యతలేదని తప్పించు కొనజాలదు".

జోవరుపై పెద్దతుపాకులు

ఫ్రెంచిసముద్రతీరములోని జర్మనుల పెద్దతుపాకులనుండి గుండ్లు బ్రిటనులోని డోవరుపైన నవంబరు ౨౫వ తేదీ ఉదయాన ప్రేల్చబడినవి.

బ్రిటనుపై జర్మనుల దాడులు

నవంబరు ౨౩వ తేదినుంచి ౨౫వ తేదివరకు బ్రిటనుపై జర్మనువిమానాల దాడులనుగురించిన వార్తలలో రెండే ముఖ్యమైనసంగతులు గలవు. ఒకటి జర్మనులదాడులు కొన్నిరోజులనుండి ఎక్కువగా మిడ్లెండ్సుపట్టణముపై జరుగుచు భయానకనష్టమును కలిగించుచున్నవి. ఇంకొకటి, ఇటాలీయువిమానాలుకూడ జర్మనువిమానాలతో కలిసి నష్టపడుచున్నవి. ఇటాలీయువిమానాలు బ్రిటిషువిమానాలనుచూడగానే బెదరుకొనిపోవుట గమనించదగినసంగతి.

నవంబరు ౨౩వ తేదీన లండను దక్షిణభాగంలోను థేమ్సు సముద్రసంగమ ప్రదేశమువద్దను కొన్ని యిండ్లు శత్రువులబాంబులచే పాడయ్యెను. ఈరోజు మిడ్లెండ్సుపై ౧౧ గంటలపాటు దాడిజరిగెను చాలమందిజనులు చచ్చిరేమోయని భయముకలుగుచున్నది. డోవర్ జలసంధివద్ద ఈరోజు ౭ ఇటాలీయువిమానాలు ఒకజర్మనువిమానము కూల్చబడినవి. నవంబరు ౨౪వ తేదీన దాడులలో చర్చిలు, సినిమాలు, బ్యాంకులు, హోటళ్లు, దుకాణాలు దెబ్బతినెను. ఈరోజు దక్షిణఇంగ్లాండులోని ఒకపట్టణముపై ఎక్కువగా దాడి జరిగెను, ఇండ్లు దుకాణాలునష్టపడెను. ఈరోజురాత్రి రెండుచర్చిలు, ఒకఆసుపత్రి, ఒక సినిమా, వాణిజ్యసంస్థల కార్యాలయములు కొన్ని పాడయ్యెను. ౨౫ వ తేది ఉదయము ఒకవిమానము, ౨౪ వతేదీన ౧౦విమానాలు, ౨౩ వతేదిన ౧౧ విమానాలు శత్రువులవి బ్రిటిషువారిచే గూల్చబడినట్లు బ్రిటిషువారుప్రకటించినారు. బ్రిటిషువారి విమానమొక్కటికూడ నష్టముకాలేదు.

తుర్కీ విదేశాంగ మంత్రితో జర్మనురాయబారి సంభాషణ

తుర్కీలో జర్మనురాయబారియగు "హెర్ వాన్ పేపన్ గారు నవంబరు ౨౩ వ తేదీన తుర్కీ విదేశాంగమంత్రియగు సారజోగ్లుగారినిఅంకారాలో దర్శించి ఏదోసంభాషించిరి. తుర్కీని హంగరీ, రుమేనియా మున్నగుదేశాలవలెనే జర్మనీ ఇటలీ, జపానుల ఒడంబడికలోకి యీడ్చవలెనని యిప్పుడు జర్మనీకితీరనికోరికయై యున్నది. ... యుద్ధమును వ్యాపించకుండ చేయవలెననిమాత్రమే జర్మనీఉద్దేశ్యమనియు "పేపన్గారు సారజోగ్లుగారికి విశ్వాసము కలిగించుటకై చెప్పినట్లు కనబడుచున్నది.

డక్కన్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బెజవాడ

ఆకర్షణీయమైన నవీన భీమాపద్ధతులు. పెట్టుబడిసొమ్మునకుగాను భద్రతయున్నూ, పట్టాదార్లకు హామీయున్ను, క్లయిములు, శీఘ్రముగా పరిష్కరించుట మున్నగు ప్రత్యేకసౌకర్యములు గలవు.

మీజీవితమును యిదివరలో భీమాచేసికొని యున్నారా? లేనిచో నేడే భీమా చేసికొనుడు. ఆలసించినచో మీజీవితము భీమాచేసికొనుటకు అర్హత లేకపోవచ్చును.

కావలెను:— ఆంధ్ర మరియు నైజామురాష్ట్రములందన్నిజిల్లాలలోను నున్నా ఏజంట్లు కావలసియున్నారు. మంచిపలుకుబడి, సమర్థతగలవారికి ప్రోత్సాహకరమునూ శాశ్వతమగునట్టి షరతులపైన ఏజన్సీ ఇవ్వబడును.

పూర్తి వివరములకుగాను ఈక్రిందుదహరించిన అడ్రసుకు వ్రాసినచో బడయగలరు.

డక్కన్ అస్యూరెన్సు కంపెనీలిమిటెడ్ హెడ్ ఆఫీసు బెజవాడ	వి. రామప్ప రెడ్డి, దేశముఖు ఛీఫఏజంటు, డక్కన్ అస్యూరెన్సుకం. లి. (నైజాము రాష్ట్రమునకు) మునగాల రాజాగారి బంగళా, సరోజినీ లేన బషీర్‌బాగ్, హైదరాబాదు-దక్కన్

వెలువడినది

హైదరాబాదుస్టేటుడైరి 1941

అంద చందములకును, ... వివిధములకును, అయిమి భాషల తిథులకును, ... ఆకరిమె మిగుల అక్కరగల డైరీని నిక్కముగా కొని ఆనందమును అనుభవించుడు.

వెల ఒకరూపాయి (కంపెనీ) మాత్రమే.

శ్రీరామా బుక్ డిపో. శికింద్రాబాద్.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 ౦/౦ డిఫెన్సు బాండ్లకొనువారికై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్‌వారు 1946 సంవత్సరపు 3౦/౦ డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతిశతి 5 వంతు ముందుగా చెల్లింపవలయును రు. 100 లకు ఆంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలవరకు ప్రతిశతి 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలక్రింద పూర్తిగ చెల్లింపవలయును.

(4) బాండు విలువనుపూర్తిచేయుటకై చెల్లింపడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తి మొత్తముచెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండుమొత్తము పూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశతి 2 1/2 వడ్డీఆగిపోయి, బాండుయివ్వబడినతేదినుండి సరియైనవడ్డి చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును చెల్లించకముందే అమ్మదలచినయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియుకమీషన్ లేకుండజేయించి దానిపైయింకా చెల్లించవలసినపైకమును పట్టుకొని మిగతపైకమునిత్తురు

హైదరాబాదు-దక్కన్ 28-8-40 } మేనేజరు. కె. జె., వికాజీ

వసంత కుసుమాకరము

బంగారు, వెండి, నంగము, ముత్యములు. పగడములు. మున్నగువాని భస్మములు, కస్తూరి, కేసరి మరియు అనేక పుష్పములరసములిందు భావన లివ్వబడినది.

గుణములు— ఈరసము మధుమేహము (Diabetes Milletus) అట్లే అన్యప్రమేహములందు మంచిగుణమిచ్చును. మూత్రముపలుమార్లు వచ్చుటను ఆపును.పుష్టికొరకు పాలు, తేనె, వెన్న లేక మీగడతో; మధుమేహమందు ఉసిరికాయ నీరుతోగాని, మామిడి లేక అల్లనేరడికాయ నీరుతో కాని, న్యగ్రోధాది కషాయముతోగాని దినమునకు ౧లేక ౨ గోలీలు సేవింపదగును.౧౪ గోలీలుగల డబ్బివెల 3-7-0

Head officeD. A. V. college Pharmacy, Lahore

హకీం జయరాందాస్ వైద్యరాజ్

బ్రాంచి: దయానంద ఆయుర్వేదిక్ కాలేజి ఫార్మసి

కోఠీ బస్సుస్టాండు, హైదరాబాదు-దక్కన్

శతమూలికాది లేహ్యము2(౧)తు } 20 గోలీలకు 3-12-0

లోహార్థక సింధూరము 3/4 తు

ఈలేహ్యము మా రత్నపు రసలేహ్యమువలె మాచే అనుభవముగ చేయబడుచున్నది. ఈయోగమునందు బలవర్ధకములైన నూరు మూలికలు 5 భస్మములు చేర్చి తయారుచేయబడినది. ఇది సుఖవ్యాధులు శీర్ణించుటచే కల్గు వ్యాధులను పోగొట్టుటలో అద్వితీయమైనది. మర్మస్థానమందలి వ్రణాలు, మూత్రవ్యాధులు, రసపోటు, పొడలు, దద్దుర్లు, మచ్చలు ఒగ్గులు, దురదలు అన్నివిధములైన వ్యాధులనున్నూ, నూతనముగజని విన కుసుమము ... నడుమునొప్పి ... 40 రోజులు విడువక సేవించిన శుద్ధరక్తము శరీరకాంతి, బలము, పౌరుష్యము నిచ్చుటయేగాక సుఖవ్యాధులవలన పోయినపుంసత్వము వృద్ధికల్గును.

ఈశ్వర ఫార్మసి, 171 గోవిందప్ప నాయకన్ వీధి మద్రాసు.

బ్రాంచీలు { ఈశ్వర ఫార్మసి, 3168 కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఈశ్వర ఫార్మసి, రామన్న పేట, వరంగల్.

భారతీయ ప్రతినిధుల సత్యాగ్రహము

దానిపరమార్థమును బూలాభాయి దేశాయిగారు తెలుపుట

బూలాభాయిదేశాయిగారు నవంబరు ౨౬వ తేదిన గాంధిమహాత్మునితో నాలుగుగంటలకాలము సంభాషించిరి. సంభాషణల అనంతరము వారువర్ధానుండి వెడలిపోవుటకుముందు వారికి అనేక సంస్థలపక్షమున పూలమాలలు వేయబడిన వి. ఆసభలో ఉపన్యసించువారు గాంధిమహాత్ముడు ప్రస్తుతమునకు తమఉపవాసమును మానుకొనినారనియు, కాని ఆవిమనసంశుద్ధికి అవసరమగుటచే జరుగవచ్చుననియు దేశాయిగారుచెప్పిరి. ఇపుడు భారతదేశప్రతినిధులు చేయుచున్న సత్యాగ్రహమువల్ల భారతదేశముయొక్క ఆత్మ సజీవముగానున్నదని నిరూపణకాగలదని వారు చెప్పిరి. "దీపము వెలిగించినాము. స్వాతంత్ర్యము సిద్ధించునవరకుఅది వెలుగుచునేయుండగలదు" సులభముగాలభ్యమగునటిదేదిగాని విలువలేనిది కాబట్టిఅందరుసత్యాగ్రహులకుసిద్ధముగా నుండవలెననిదేశాయిగారుచెప్పిరి.

భారతశాసనసభయగుఅసెంబ్లీలో ప్రభుత్వము వారుకోరినట్టి ఖర్చుమొత్తముల నిరాకరణగురించి దేశాయిగారియిట్లుఅభిప్రాయమిచ్చిరి. "భారతదేశముయుద్ధమునకువ్యతిరేకము. మరియొకవిధముగా ప్రిటనుచెప్పితే లోకము మోసపోదు."

కాంగ్రెసుకుతెలుపలనుండుముసల్మానులును, ఇతరపక్షములును కాంగ్రెసువారిని వారికితోచినట్లుపోరాడవలసినదనియు, అందుకుఅటంకము కలిగించవద్దనియు దేశాయిగారు విజ్ఞప్తిచేసిరి.

ఆదేసభలో జమ్నలాల్ బజాజుగారు ఉపన్యసించుచు సత్యాగ్రహము వ్యాపించితీరగలదనియు, అందరుదానికిసిద్ధులుకావలెననిచెప్పి, "నేనుయుద్ధప్రతికూలోపన్యాసముచేయుటలేదు, అవసరమైనపుడుచేయగలను" అనిచెప్పిరి.

జంఖిండి సంస్థానములో క్రొత్త సంస్కరణములు

ప్రజా ప్రతినిధులలో నొకరు మంత్రి

జంఖిండిసంస్థానమునకు క్రొత్త రాజకీయసంస్కరణములిచ్చినట్లు ఆసంస్థానపు అసాధారణ గజెటులో, ఆసంస్థానరాజాగారి పుట్టినదినోత్సవసందర్భమున ప్రకటించబడినది. ఈ సంస్కరణలవిషయమైవిచారణచేసిన ప్రత్యేకఉపసంఘమువారుగావించినసూచనలను పరిశీలించి, రాజాగారుకొన్నిశాఖలనుమాత్రము ప్రజాప్రతినిధులఆధికారమునకు వశపరచు ఏర్పాటుచేసినారు. శాసనసభలలో ప్రజలచేఎన్నుకొనబడినప్రతినిధులలోనుండి ఒకరుమంత్రిగానియోజించబడుదురు: వారికివిద్య, వైద్యము, నిర్మాణశాఖ, వ్యవసాయము, పారిశుద్ధ్యము, అడవులు, స్థానికస్వపరిపాలనము, గ్రామోద్ధరణము, రిజిస్ట్రేషను, సహకారశాఖ—ఇవిఅప్పగించబడెను

శాసనసభలో ౩౦మందిసభ్యులలో ౨౦మంది ప్రజలచేఎన్నుకొనబడుదురు, ౧౦మందిరాజాగారిచేనియోగముచేయబడుదురు. అట్లు నియోగముచేయబడినవారిలో సగముమందిఅనధికారులైయుండగలరు: హరిజనులకు, స్త్రీలకు ప్రత్యేక ప్రతినిధులుండునట్లు ఏర్పాటుచేయబడినది. సంస్థానప్రజలలో అన్నితెగలవారలకును పూర్వముకంటెయెక్కువమందికి శాసనసభసభ్యుల నెన్నుకొనేహక్కు ఇవ్వబడినది.

ప్రపంచశాంతికై ఒకవారం ఉపవాస వ్రతము

ప్రపంచక్రైస్తవమత గురువుగారి తపస్సు

ప్రపంచక్రైస్తవమత గురువగు పోపుగారు ప్రపంచశాంతిని ప్రసాదించుము భగవంతుడా, అని ప్రార్థనగా — ఒకవారమురోజులు ఉపవాసవ్రతముచేయగలరని తెలియుచున్నది. యెప్పుడో ఏమో తెలియుటలేదు.

బాబెహాదురుమాతు మంత్రులకు

పొడిగింపుకూడదు

ఇత్తెహాదువారి ఆంక్ష

హైదరాబాదు, ౨౭ జై

౧౫ జైనాడు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘకార్యనిర్వాహకవర్గమువారు అత్యవసర రహస్యసమావేశమునుచేసిరి జిల్లాలనుండి మూర్ధన్యనాయకులువిచ్చేసిరి—నవాబు బహద్దరుయార్జంగు బహద్దరుగారు ఆరోగ్యార్థము తమజాగీరుకు వెళ్లియుండిరి—అచ్చటినుండి వారిదేపనిగా విచ్చేసిరి వారనేక రాజ్యరాజ్యాంతర మతమతాంతర, రాజ్యాంగోద్యోగ సమస్యలను క్షుణ్ణంగాచర్చించిరి సరిగా౭గంటలకుసాయంకాలమునుండిమూడుకొట్టేవరకుజరిగెను ఇదంతా పరమరహస్యంగాజరిగింది. అందువారు జారవిడువగలిగినంతవరకు బయటపడిన విషయాలనుకొన్ని ఉర్దూపత్రికలలో ప్రకటించినారు 'అందుముఖ్యమైనదేమనగా' 'ఎంతవరకైతే బాబెహదురుమాతు ప్రభుత్వకార్యనిర్వాహక మంత్రిసభలో మార్పులుజరుగవో అంతవరకు రాష్ట్రమునందు నైసర్గికస్థానము అభిప్రాయము వహించజాలరు" ఇదేవిషయాన్ని మూకుమ్మడిగానూ పాటిగా ముమ్మాటికలో బంచి చర్చించి గుర్తించి వారు స్వయముగా వీరు తెల్పినారు

"ఈబాబెహదురుమాతులోని మార్పును ౧౦ చి యీయుత్తెహాదువారు యిదివరలోకూడ పలుమారు అభిప్రాయప్రకటన గావించియుండిరి. రాష్ట్రములోని ప్రజలనుతృప్తికని కేఅట్లు మంత్రులలో మార్పుకావలెను మంత్రులకు అనవసరంగా ఉద్యోగంకాలం పొడిగించుట రావడాంటా విచారకరం, ప్రపంచంలో ఎక్కడకూడ ఇట్టి సమరహితపద్ధతి మానలేదు విశేషమైతే ఐదేండ్లకంటే ఎక్కువకాలం మంత్రులకు ఉద్యోగంలో ఉండనీయకూడదు ఈవిధంగా ఇత్తెహాదు వారు తీర్మానించి దానినిఅమలుచేయుటకై మహనీయ నిజాం ప్రభువు గారికంపుకొనినారట.

చందూలాల్ టి. పారిఖ్

కింగ్సువే, సికింద్రాబాదు-దక్కను.

యీ క్రిందివాటికి ఏజంట్లు	యీక్రిందివాటికి స్టాకిస్టులు
ఐ. సి. ఐ. రంగులు	లూబ్రికేటింగు నూనెలు
ఐ. సి. ఐ. హెవీకెమికల్సు	మిల్ జిన్ స్టోర్సు
రస్టన్ యింజన్లు	బియ్యపు మరలు
నీటిపంపులు	మోటారు సామానులు
గుడ్ యియర్ రబ్బరు బెల్టింగులు	ఎలక్ట్రికు సామానులు
సి. యస్. సి. క్రాంపార్సు	

కెటీ వైట్ రోజ్ ఆయిల్ నెం. 777

వెంట్రుకలు రాలిపోవుటనా.

నూతన తేజమును కలుగజేయును

హిందూదేశపువేడిప్రదేశములలో, మీవెంట్రుకలను ఆరోగ్యముగాయుంచుటకు మంచితైలముకొఱకయును రిజిష్టర్డు ట్రేడ్ మార్కు నెం 777 గల్గిన,

కెటీ వైట్ రోజ్ ఆయిల్

ఉపయోగించుటకు ప్రారంభించుడు అదిమీతలను ఎంతకాలమునకైనను చల్లగాయుంచును మీమాడనుశుభ్రముగా నుంచి పలుకొప్పిరాకుండజేయును.

కెటీ వైట్ రోజ్ ఆయిల్ నెం. 777 ను ప్రతిదినముఉపయోగించుచుండిన యెడల మీవెంట్రుకలను పెత్తగాను కాంతివంతముగను అందముగనుఉంచును.

కొనేటప్పుడు జాగ్రత్తగా కెటీ వైట్ రోజ్, ఆయిల్ ట్రేడ్ మార్కు నెం. 777 అది చూచికొనండి. వేరేరకముతీసుకొనవద్దు. ఒకసీసావెల రు. 0-14-0 వి. పి. చార్జీలు ప్రత్యేకము 0-0-9 స్టాంపులుపంపినయెడల నమూనాసీసా ఉచితముగా పంపగలము.

ప్రపంచప్రఖ్యాతిగాంచిన కెటీ వైట్ రోజ్

నెం. 777

గులాబీపుష్పముల సువాసనగాలవీచునటుగల ప్రసిద్ధమైన ఉత్తమ సెంటు యిప్పుడు యిచ్చేదోంటారు, వెల పావు సీసాబుడ్డి రు. 1-1,2 డ్రాంబుడ్డి 8 అణాలు నమూనా 2 అణాలు టపాస్టాంపులు పంపినవారికిచ్చెదము.

తయారుచేసినవారు

కాఠియావార్ ట్రేడింగ్ కంపెనీ.

సెంట్రల్ బెయిర్ స్ట్రీటు, బొంబాయి.

హిందూవిద్యార్థులసభ

హైదరాబాదు, ౩ జై

హైదరాబాదు హిందూవిద్యార్థులు హైదరాబాదునగరం దేవిడీలో గురువారంనాడు సభజరిపేవారైయుండిరి. కాని సభకు అనుమతిని రాకరింపబడినందున సభఆగిపోయెను.

విద్యాపీఠవిద్యార్థిసంఘము

ఉస్మానియావిద్యార్థులసంఘములో హిందూవిద్యార్థులు పాల్గొనకుండుటకును వారుతమకొరకై ప్రత్యేకసంఘాన్ని నిర్మించుకొనుటకు నిర్ణయించుకొన్నారు.

కొలతలు తూకాలు

రాష్ట్రమంతటను ఒకేవిధముగుకొలతలు తూకాలు ఏర్పాటుచేయుటకై వ్యాపారపరిశ్రమశాఖవారు ఒకశాసనము తేనున్నారట.

మార్కెన్పై రాజద్రోహం

హైదరాబాదు ౩ జై

మార్కెన్పై రాజద్రోహము అను ఆరోపణను పోలీసువారు ఉపసంహరించుకొన్నారని తెలియవచ్చుచున్నది.

మద్యనిరోధకకేంద్ర సంఘము

గ్రామ కార్యక్రమము

గ్రామవాసులకు మద్యపానము వలన కలుగు అనేకనష్టములను తెలుపుచు వారిభ్రమలందు మార్పు కలిగించుటకుగాను ప్రతినెల గ్రామములలో ప్రచారముగావించుటకు ప్రచారకునిపంపవలయునని కేంద్రసంఘమువారు నిర్ణయించినారు. సంఘప్రచారకులు ఉపన్యాసములద్వారా యక్షిణీదీపప్రదర్శనములద్వారా మద్యనిరోధక ప్రచారముగావించెదరు.

ఈకార్యక్రమము ఆజారు ౧౩౫౦ నుండియే కార్యరూపముదాల్చినది. ఇబ్రాహింపట్నం, అరుట్ల గ్రామములందు మంచి ప్రచారము జరిగినది. వివరములు ఈక్రిందను గమనింపబడుచున్నవి.

౧౩౫౦ ఆజారునుండి కేంద్రసంఘముతో సహకారము గావింపగలరనియు, ఎక్కువసంఖ్యలో సంఘసభ్యులుగా చేరగలరనియు, సభలు, సమావేశములు గావించుటలో ప్రచారకులకు వారికిఅన్నివిధముల సహాయము గావింపగలరనియు, ఈసందర్భమున మేము ప్రజలను ప్రార్థించుచున్నాము. త్రాగుడు మానినవో మాకత్యంత సంతోషముకాగలదు.

హైదరాబాదునుండి ౨౦ మైళ్ల దూరముననున్న ఇబ్రాహింపట్నంలో ౨౫-౧-౫౦ రాత్రి ౯-౧౦వరకు హరిజనవాడకు సమీపమున బహిరంగసభ సమావేశపరుపడెను. ఇబ్రాహింపట్టణ తాలూకా ఆంధ్రజన సంఘ కార్యదర్శియగు శ్రీనివాసరావు రామారిగారు మ. పా. ని. కేంద్ర సంఘమును సభకుపరిచయముకొనుపరచిరి.

శ్రీయుత వెంకటేశ్వరరావు గారు రాజన్నయను కథను యక్షిణీదీపము ద్వారా ప్రదర్శించుచు త్రాగుడును మానుటవలన కలుగు నష్టములను తెలియపరచిరి. హరిజనులును స్త్రీలును ఎక్కువసంఖ్యలో సభనలంకరించి యుండిరి. ౨౬-౧-౫౦ నాడు ప్రజకోరికపై గ్రామమధ్యమందున్న అటల మైదానంలో రాత్రి ౯-౧౦ వరకు హరిదాసీయను కథ యక్షిణీదీపముద్వారా ప్రదర్శింపబడెను. శ్రీశేషాచారిగారు మద్యనిరోధమునుగూర్చి ఉపన్యసించిరి.

ఇబ్రాహింపట్నంనుండి ౧౦ మైళ్ల దూరమున కొల్హాపురకరుగారి జాగీరులోని అరుట్ల గ్రామములో ౨౭-౧-౫౦ రాత్రి ౯-౧౦వరకు శ్రీమాడపాటి హనుమంతరాయ ఆంధ్ర గ్రంథాలయ భవనము ప్రక్కనున్న మైదానమునందు సభసమావేశపరుపబడెను ౫, ౬ వందలమంది వచ్చియుండిరి యక్షిణీదీపప్రదర్శనము గావింపబడెను. కరపత్రాలు వితరణచేయబడెను

౨౮-౧-౫౦ నాడు స్థానిక యువకులకోరికపై హరిజనవాడలో ప్రత్యేకసభ సమావేశపరుపబడెను. హరిజన స్త్రీపురుషులందరును వచ్చియుండిరి.

శ్రీయుతులు శ్రీనివాసరావు, యాదగిరి, పాపిరెడ్డి గారలు కేంద్రసంఘమునకు, మద్యనిరోధకకార్యమును ఏమరిపరచిరి. మా శేషాచార్యరావు గారు వివరముగా మద్యపానమువలన కలుగు నష్టములను గూర్చి చర్చించిరి మద్యపానమును విడవలయునని ప్రార్థించిరి, సభలో నైతికానుష్ఠానముగానున్నదని సమ్మిశ్రిత సభాంతమున యువకులు మాడపాటి, శ్రీనివాసరావు గారలు పిల్లలకు ఒక్కొక్క రూపాయి బహుమతి యిచ్చియుండిరి

చిరకాలము వైవాహిక జీవితానందమును పొందెదరుగాక

మిమ్ము క్రొత్తపెండ్లికొడుకులలోనే మంచిబలవంతులుగను పుంసత్వశక్తిగలవారిగను చేయగల "డా. మహాంబ్స వైటల్ పిల్సు" వాడుమనిమీకు జ్ఞాపకంచేస్తూనాము. నిర్విఘ్నప్రఖ్యాతమైన ఔషధి మాత్రలనుండి తయారుచేయబడినవి ఒక్కొక్కపెట్టెలో 10 మోతాదులుండును. ప్రతిమోతాదు ఏవయసువారైనా మంచి శక్తివంతులుగాచేయును మీ కెన్నడు వద్దు "డా. మహాంబ్స వైటల్ పిల్సు" ఒకపెట్టెకొనవలెను దానివల్ల మీ సంసార జీవితమెంత ఆనందాతిశయముగా నుండునో చూడండి వెల పెట్టె1-కి రూ. 5/-పోస్టేజిఅణాలు9 - పెద్ద కెమిస్టుల అందరివద్దను దొరకును

ఏజంట్లు....సయ్యద్ అబ్దుల్ రజాక్ అండ్ కో మ.ఘు.వ. నిజాం కెమిస్టులు, చార్ కమాన్ .. హైదరాబాదు (దక్కన్).

A product of MAHAMBS REMEDIES LTD. P. O. Box 954, BOMBAY

సంవత్సరము చందా ... ... లకు ... ... ప్రతిపెంపినమూల్యం సంపించబడు ... ... పాతపత్రికలకు వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions — Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn. | Monday 2 December 1940 | Number 58

వ్యక్తిసత్యాగ్రహోద్యమము

రెండవమెట్టులో ౫౦౦ మంది సత్యాగ్రహులు

బొంబాయిలో సత్యాగ్రహోద్యమ సంగతు లు తెలిసిన కాంగ్రెసువారలతో మాట్లాడుటవల్ల ఇప్పటివీర్పాటు ప్రకారము ఇంతవరకు సత్యాగ్రహము చేసినవారిలో సహా ... వంబరు నెల ఆఖరువరకు ౧౫౦౦ మంది సత్యాగ్రహము చేయగలరనియు తర్వాత డిసెంబరు నెలఆఖరువరకు ౫౦౦ మంది సత్యాగ్రహముచేయునట్లు గాంధిమహాత్ము డు ఏర్పాటుచేయుచున్నాడనియు కనబడుచున్నది.

నవంబరు నెలఆఖరులోగా సత్యాగ్రహముచే యదలచినవారిలో సోషలిస్టులుకూడ చాలమంది చేరియున్నారు. అఖిలభారతకాంగ్రెసు సోషలిస్టుపార్టీప్రధానకార్యదర్శి యూసుఫ్ మెహరలీగారు నవంబరునెలఆఖరులో సత్యాగ్రహము చేయగలరు.

[illegible]

[illegible] చిదంబర రెడ్డియార్ గారు తిరుమనాపల్లిలోను ... జనులకు యుద్ధప్రతికూలములైన కరపత్రములను పంచిపెట్టిన నేరముకై నవంబరు ... తేదిన వారిగ్రామమందే అరెస్టుచేయబడిరి. ...

[illegible]

హరిజనుని సత్యాగ్రహము

[illegible]

బీహారు రాష్ట్రపూర్వప్రధాని

[illegible]

స్త్రీసత్యాగ్రహము

[illegible]

స్త్రీసత్యాగ్రహులు

[illegible]

గాంధి మహాత్మునితో 'స్టేట్సుమెన్' సంపాదకుని చర్చ

[illegible]

భారతదేశానికి క్రొత్త ప్రధాన సేనాని

[illegible]

బీహారులో సత్యాగ్రహం

[illegible]

సత్యాగ్రహముకై రాకూడదనిచాటు

[illegible]

యుద్ధముయెడ భారతదేశవైఖరి

అసెంబ్లీ అభిప్రాయమే నిదర్శనము

అమెరికాగారికి పట్టాభిగారి సమాధానము

డాక్టరుపట్టాభిసీతారామయ్యగారు ఒక వార్తా వ్యాపారసంస్థ ప్రతినిధితో అమెరికాను బ్రిటిషుపార్లమెంటులో సభలో ఇచ్చిన ఉపన్యాసమునుగూర్చి యిట్లు అభిప్రాయమిచ్చినారు:—

"భారతదేశమునుండి యుద్దమునకులభించుచున్న సహాయము సంతోషముతో యివ్వబడుచున్నదియు ... [illegible]

[illegible]

పైచెప్పిన రెండు ప్రకటనలనుకలిపిచూచినచో ... మార్పించేమాట తలపెటలేదని నిస్సంశయముగా చెప్పగలము."

రాజగోపాలాచారిగారి అభిప్రాయము

కేంద్రశాసనసభయగు అసెంబ్లీలో ప్రభుత్వమువారుకోరిన అదనపుఖర్చు మొత్తము నిరాకరణనుగూర్చి సి. రాజగోపాలాచారిగారిట్లు అభిప్రాయమిచ్చినారు. "ఎన్నుకొనబడిన సభ్యులలో గరిష్ఠసంఖ్యాకులు ప్రభుత్వమువారికి అనుకూలమైనవారు. ... ప్రతికూలమైనవి.

నిర్బంధమువల్ల నోరెత్తకయుండుటనుచూచి ప్రభుత్వమువారు యుద్ధానికి భారతదేశము సమ్మతించినదనిచెప్పేమాటకు వీలులేకుండేటట్లు స్పష్టముగా అసెంబ్లీవారితీర్పుఉన్నది.

సింధు మంత్రివర్గము

[illegible]

పట్వారిగిరి నుండి ఉద్వాసన

[illegible]

జాగీరులు సభ్యులకు ఉచితము

గ్రంథకర్తలు. సురవరము ప్రతాపరెడ్డిగారు, ఉమ్మెత్తల కేశవరావు.

౨౦౦ పేజీలు, వెల ఒక్కఅణా మాత్రమే.

దీనియందు జాగీరుప్రజల స్థితిగతులు

● జాగీరుల వివరములు

● జాగీరులకు సంబంధించిన భూములు, ఫర్మానులు మొదలగు వివరములు

కాంగ్రెసు చరిత్ర రెండు భాగములు

గ్రంథకర్త: ... సత్యనారాయణ.

1885 నుండి 1916 వరకు

వివరములకు:— ... (మేనేజరు) ... హైదరాబాదు-దక్కను.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A. B.L.